విలేఖరులు కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665
గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 13 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 24 బుధవారం ఏప్రియల్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE -13 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 24 WEDNESDAY APRIL 2024 | PAGES : 8 | Rs :2-00

## కాంగ్రెస్ హయాంలో హనుమాన్ చాలీసా విన్నా నేరమే



జైపూర్: లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి ధ్వజమెత్తారు. ఆ పార్టీ హయాంలో ప్రజలు తమ విశ్వాసాలను పాటించడానికి కూడా కష్టపడాల్సి వస్తోందన్నారు.రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన 'సంపద పునఃపంపిణీ' ప్రకటనను మళ్లీ ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు."మూడు రోజుల క్రితం కాంగ్రెస్ ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలను నేను బయటపెట్టా. సంపదను దోచుకుని కొంతమంది వ్యక్తులకు పంచిపెట్టాలన్న వారి కుట్రలను దేశ ప్రజల ముందుంచా. దీంతో కాంగ్రెస్, విపక్ష కూటమి ఆగ్రహానికి గురైంది. అందుకే ఇప్పుడు వారు మోదీపై నిందలు వేయడం మొదలుపెట్టారు. సంపద పునఃపంపిణీ కోసం సర్వే చేస్తామని వారి నేతలే చెప్పారు. ఇప్పుడు ఆ రహస్యాన్ని బయటపెడితే వణుకుత ున్నారు" అని మోదీ ఎద్దేవా చేశారు.కర్ణాటకలో ఓ యువకుడిపై జరిగిన దాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. "కాంగ్రెస్ పాలనలో ప్రజలు తమ విశ్వాసాలను స్వేచ్ఛగా అనుసరిం చలేకపో తున్నారు. కనీసం హనుమాన్ చాలీసా విన్నా అది నేరం అయిపోయింది" అని మండిపడ్డారు. గతంలో రాజస్థాన్‌లోనూ ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రామనవమి ఉత్సవాలపై నిషేధం విధించారని ప్రధాని ఆరోపించారు. ఇటీవల కర్ణాటకలో ఓ దుకాణ దారుపై కొందరు మూక దాడికి పాల్పడ్డారు. తన దుకాణంలో హనుమాన్ చాలీసా వినడం వల్లే అతడిపై దాడి జరిగిందని కథనాలు వచ్చాయి.ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'యువరాజు' చెప్పినట్టు ఎవరెవరు ఎంత సంపాదిస్తున్నారు? ఎవరికి ఎన్ని ఆస్తులు ఉ న్నాయో, అమ్మానాన్న లకు, అక్కచెల్లెళ్లకు ఎంత బంగారం ఉందో విచారణ జరుపుతారని మోదీ వ్యాఖ్యానించారు.

## ప్రతి ఆడబిడ్డను లక్షాధికారిని చేసే బాధ్యత నాది: చంద్రబాబు



బొండపల్లి: ఆడ పిల్లలకు పుట్టినిల్లు తెలుగుదేశం అని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికలు రాగానే మోసగాళ్లు వస్తారు.. రకరకాల మాటలు చెప్తారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విజయ నగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని బొండపల్లిలో మహిళలతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. "మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చిన వ్యక్తి దివంగత నేత ఎన్టీఆర్. కానీ జగన్ మాత్రం ఆయన చెల్లెమ్మకు ఆస్తి కాకుండా అప్పులు ఇచ్చారు. ఆడబిడ్డలు బాగా చదువుకోవాలని మహిళా యూనివర్సిటీలు స్థాపించాం. మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించాం. ఆడ బిడ్డల చదువుకు తెదేపా ఎంతో కృషి చేసింది. వారిని లక్షాధికారిని చేసే బాధ్యత నాది.జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముద్దులు పెట్టాడు.. అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు కురిపిస్తున్నాడు. మీకు రూ.పది ఇచ్చి.. రూ.వంద దోచేస్తున్నారు. ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. వైకాపా పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయింది" అని చంద్రబాబు విమర్శించారు.

## నామినేషన్ వేసిన పవన్.. అఖండ విజయం ఎన్డీయేదేనని ధీమా



పిఠాపురం: ఏపీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పిఠాపురం అసెంబ్లీ స్థానానికి జనసేన అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు.కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల ంలోని చేబ్రోలులోని నివాసం నుంచి పిఠాపురంలోని పాదగయ క్షేత్రం వరకు ఆయన ర్యాలీగా తరలి వెళ్లారు. ఆ తర్వాత ఆర్వో కార్యాలయానికి చేరుకుని నామినేషన్ దాఖలు చేశారు. తెదేపా మాజీ ఎమ్మెల్యే వర్మ, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

**పవన్ కల్యాణ్ ఐదేళ్ల సంపాదన రూ.114 కోట్లు.. అప్పులు రూ.64 కోట్లు**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో తన ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు వెల్లడించారు .ఐదేళ్లలో ఆయన సంపాదన రూ.114,76,78,300. ఇందుకు ఆదాయపన్నుగా రూ.47,07,32,875, జీఎస్టీ కింద రూ.26, 84,70,000 చెల్లించినట్టు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పవన్ అప్పులు రూ.64,26,84,453గా ప్రకటించారు. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రూ.17,56,84,453, వ్యక్తుల నుంచి తీసుకున్నవి రూ.46.70 కోట్లు అని వివరించారు.

**విరాళాలు రూ.20కోట్లు పైనే..**

వివిధ సంస్థలు, జనసేన పార్టీ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల కోసం రూ.17, 15,00,000 విరాళం అందించినట్టు తెలిపారు. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, జనసేన క్రియాశీలక కార్యకర్తల ప్రమాద బీమా లాంటి కార్యక్రమాల కోసం వేర్వేరు సంద ర్భాల్లో విరాళాలు అందజేసినట్టు వివరించారు. వివిధ సంస్థలకు రూ.3,32,11,717ల విరాళాలు అందచేశారు. కేంద్రీయ సైనిక్ బోర్డుకు రూ.కోటి, ఏపీ సీఎం సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ సీఎం సహాయ నిధికి రూ.50లక్షలు, శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు రూ.రూ.30,11,717, పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్ లెన్స్‌కు రూ.2 లక్షలు విరాళం ఇచ్చినట్టు పేర్కొన్నారు.

# బాపట్లలో షర్మిల ప్రచారం తుస్స్...!!

- నియోజకవర్గంలో నాయకత్వ లోపమా.. ??
- నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కి శాపమా.. ??
- కేవలం 500 నుండి 1000 మంది హాజరు.. ??





రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఏప్రిల్ 23 : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అత్యంత దయనీయ పరిస్థితికి చేరిందని నియోజకవర్గంలో అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అందుకు మంగళవారం ఎన్నికల ప్రచారం నిమిత్తం కర్లపాలెం కు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకురాలు, రాష్ట్ర అధ్యక్షురాలైన వైఎస్ షర్మిల రెడ్డి కార్యక్రమమే సాక్ష్యం. ఒక వార్డు కౌన్సిలర్ సభ నిర్వహించే హాజరయ్యే అంత జనం పార్టీ ముఖ్య నాయకురాలు, స్టార్ క్యాంపెయినర్ మరియు 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేకర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల పాల్గొన్న బహిరంగ సభ కు కనీసం వేల మంది జనం కుడా హాజరవ్వకపోవడం ఆమెకు ఎంతో అగౌరవాన్ని మిగిల్చిందనే చెప్పుకోవచ్చు. గతంలో రెండు పర్యాయాలు నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆనాటి నేతలు పార్టీ ని వీడటంతో కొత్త నాయకులు పగ్గాలు చేపట్టారు. అప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ కి గ్రహణం పట్టిందంటూ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం లో కనీసం పార్టీని బలోపేతం చేసే సమర్థత లేని నాయకులు పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులుగా పదవులు చేపట్టి పార్టీ కి భ్రష్టు పట్టిస్తున్నారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. పార్లమెంటు స్థాయి నాయకుడేమో కేవలం ఎన్నికల సమయం లో ప్రత్యక్షమావు తుంటారని, నియోజకవర్గ స్థాయి నాయకుడు స్థానికంగానే ఉన్నప్పటికీ ఎప్పుడో ఒకసారి నేను కుడా ఉన్నాననే విధంగా నలుగురు విలేకరులతో మీడియా సమావేశాలు నిర్వహిస్తే ఇంకా నియోజకవర్గం లో పార్టీ బలోపేతం యే విధంగా అవుతుందంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి అసమర్ధ నాయ కత్వంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం లో అట్టడుగుస్థాయికి వెళిపోతు ందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకపోతే గత నెల బాపట్ల పట్టణంలో వైఎస్ షర్మిల నిర్వహించిన బహిరంగ సభ లో స్థానిక శాసనసభ్యులు కోనా రఘుపతి పై చేసిన విమర్శలకు కోనా రఘుపతి స్పందిస్తూ "షర్మిల వైఎస్ రాజశేకర్ రెడ్డి బిడ్డ కాకపోయి ఉంటె వైసిపి కార్యకర్తల ఆగ్రహానికి బాపట్ల దాటి వెళ్ళేది కాదు" అని చేసిన వ్యాక్యలకు భయపడి బాపట్ల లో కాకుండా దూరంగా కర్లపాలెం లో మంగళవారం షర్మిల సభ నిర్వహించారంటు నియోజకవర్గ ప్రజలు వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. అయినప్పటికీ నియోజకవర్గ నాయకులు జనసమీకరణ చేయడంలోనూ ఇంతటి వైఫల్యం చెందటం ఎంతో సిగ్గుచేటని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో తాను పోటికి నిలబడతానంటూ కౌన్సిలర్ స్థాయి వ్యక్తి కోరగా తన వద్ద నుండి ఓ నేత భారీ మొత్తంలో నగదును డిమాండ్ చేశారని అందుకే సదరు వ్యక్తి తన నిర్ణయాన్ని నిష్క్రమిన్చుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే విధంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తమాసు సత్యం ముందుకు రాగా తిరిగి అతను కూడా వెనకడుగు వేయడం జరిగింది. ఒకప్పుడు బాపట్ల నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉండేదని, ఇటువంటి నాయకుల నాయకత్వ లోపం వలన కాంగ్రెస్ పార్టీ అట్టడుగు స్థాయికి చేరిపోతుందని, తిరిగి పార్టీ కి బాపట్ల నియోజకవర్గం లో పూర్వ వైభవం రావాలంటే ఎందరో నాయకులు మారాలంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## జనసేనకు మద్దతుగా మెగాస్టార్...పిఠాపురంలో రెండు రోజులు పర్యటన



అమరావతి: ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం హాట్ టాపిక్‌గా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో పిఠాపురం సెంట్రర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారింది.పవన్ కల్యాణ్ 2019 ఎన్నికల్లో భీమవరం, గాజువాక నియోజకవర్గాల్లో పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయారు . ఈసారి అలాంటి తప్పు జరగ్గకుండా జాగ్రత్తపడుతున్నారు.దీనిలో భాగంగానే కాపులు అధిక సంఖ్యలో ఉండే పిఠాపురం నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారాయన. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను పోటీ చేయబోయే నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ విస్తృతంగా పర్యటించారు.నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన పవన్ కల్యాణ్.. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత తన స్నేహితులతో ఇక్కడ కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిని కట్టిస్తానని నియోజకవర్గ ప్రజలకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పిఠాపురంలో జనసేన అభ్యర్థిగా పవన్ కల్యాణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే తమ్ముడు పవన్ కల్యాణ్ తరుఫున ప్రచారం నిర్వహించడానికి మెగాస్టార్ చిరంజీవిరెడీ అవుతున్నారని తెలుస్తోంది. చిరంజీవి ఇప్పటికే కూటమి నేతలకు తన మద్దతు ప్రకటించారు.ఇప్పుడు నేరుగా తన తమ్ముడు పవన్ తరుఫున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు రెండు రోజులు గ్యాప్ ఇచ్చి మరీ పిఠాపురంలో జనసేన పార్టీ తరుఫున చిరంజీవి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అండగా జబర్దస్త్ ఆర్టిస్టులు జనసేనకు ప్రచారం నిర్వహిస్తున్నారు. టీడీపీ మద్దతు ఉండటంతో పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపు ఈజీ అని కూటమి నేతలు భావిస్తున్నారు. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి మద్దతు కూడా తోడైతే పవన్‌కు భారీ మెజార్టీ రావడం ఖాయమని ఆయన అభిమానులు చెబుతున్నారు. మరీ తమ్ముడుకు అండగా చిరంజీవి ప్రచారం చేస్తారో లేదో చూడాలి.

## ఎస్.ఎస్.టి బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 23 : ఎస్.ఎస్.టి బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశిం చారు. బాపట్ల జిల్లాలో చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న విధుల గురించి మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి వీక్షణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న విధులు, వాహన తనిఖీలు చేసే విధానం, ప్రజలతో నడుచుకోవలసిన తీరు, ఇతర విధి విధానాల గురించి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలంటే ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహిస్తున్న విధులు చాలా కీలకమైనవని, వారి విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నామని, జిల్లాలోని ప్రతి చెక్ పోస్ట్ లో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని, ఎస్.ఎస్.టి బృందాలు నిర్వహించే వాహన తనిఖీలను జిల్లా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించబడుతుందన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో మూడు షిఫ్ట్ లలో 24 గంటల పాటు ఎస్.ఎస్.టి బృందాలు విధులు నిర్వహించే విధంగా పోలీస్ సిబ్బందిని, రెవెన్యూ అధికారులను నియమించడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ లలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపాలన్నారు. వాహన తనిఖీలు నిర్వహించే సమయంలో వాహనదారులతో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, అక్రమంగా తరలిస్తున్న మద్యం, నగదు, బహుమతులు, ఇతర ప్రచార వస్తువులను సీజ్ చేయాలన్నారు. రూ.50,000 కన్నా ఎక్కువ మొత్తంలో నగదు రవాణా చేస్తున్న, పదివేల రూపాయలు కన్నా ఎక్కువ విలువ గల ప్రచార సామాగ్రి తరలిస్తున్న వాటిని సీజ్ చేయాలన్నారు. సీజ్ చేయబడిన నగదును జిల్లా గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలన్నారు. ఎవరి దగ్గర అయితే నగదు సీజ్ చేస్తున్నారో వారికి సీజ్ చేయబడిన నగదు, ఇతర వస్తువులను తిరిగి పొందేందుకు వాటికి సంబంధించిన సరైన ఆధారాలు, పత్రాలను తీసుకొని జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులను ఏవిధంగా సంప్రదించాలో తెలియపరచి, సీజ్ చేసిన నగదు యొక్క రసీదులను వారికి అందజేయాలన్నారు. ఎస్.ఎస్.టి బృందాలలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది వారు విధులను మరింత మెరుగుపరుచుకోవా లన్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు గురి చేసే బహుమతులు కట్టడి చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ లు కె.శ్రీనివాస రెడ్డి, సిహెచ్.సింగయ్య, జిల్లాలోని నియోజక వర్గ నొడల్ పోలీస్ అధికారులు, ఎస్.ఎస్.టి బృందాల సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పసివాళ్ల ఆహారంతో ఆటలా!

తొమ్మిదేళ్లనాటి మ్యాగీ నూడిల్స్ వివాదం నుంచి బయటపడి రెండు వారాలు గడిచాయో లేదో... నెస్లే కంపెనీ మెడకు కొత్తగా సెరిలాక్ తగువు చుట్టుకుంది. ఈసారి దీని మూలం మన దేశంలో కాదు, స్విట్జర్లాండ్‌లో వుంది. భిన్న రకాల ఉత్పత్తుల ద్వారా లాభాల రూపంలో ఏటా వేలాదికోట్ల రూపాయలు తరలించుకుపోతున్న బహుళజాతి సంస్థలకు ఇక్కడి ప్రజల ఆరోగ్యం విషయంలోగానీ... ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలపైగానీ పెద్దగా పట్టింపు వుండదని చాలామంది చేసే ఆరోపణ. అడపా దడపా వెల్లడవుతున్న అంశాలు వాటిని బలపరిచేవిగానే వుంటున్నాయి. భారత్‌లో పసివాళ్ల ఆకలి తీర్చడానికి తల్లులు ఉపయోగించే సెరిలాక్‌లో అధిక శాతం చక్కెరవుంటున్నదని స్విట్జర్లాండ్‌లోని స్వచ్ఛంద సంస్థ 'పబ్లిక్ ఐ' మరో సంస్థ అంతర్జాతీయ బేబీ ఫుడ్ యాక్షన్ నెట్‌వర్క్ (ఐబీ-ఫాన్)తో కలిసి గురువారం బయటపెట్టాక దేశం నివ్వెరపోయింది. నెస్లే సంస్థ ఒక్క భారత్‌లో మాత్రమే కాదు, యూరప్ దేశాలతోపాటు ఆఫ్రికా, లాటిన్ అమెరికా, దక్షిణాసియా దేశాల్లో కూడా సెరిలాక్ విక్రయిస్తోంది. కానీ యూరప్ దేశాల పిల్లల కోసం తయారుచేసే సెరిలాక్‌కూ, వేరే దేశాల్లో విక్రయించే సెరిలాక్‌కూ చాలా వ్యత్యాసం వుంది. యూరప్ దేశాల్లో విక్రయించే సెరిలాక్‌లో అసలు చక్కెర పదార్థాలే వాడని నెస్లే... ఇతరచోట్ల మాత్రం యథేచ్ఛగా వినియోగిస్తున్నట్టు 'పబ్లిక్ ఐ' తెలిపింది. మూడేళ్లలోపు పిల్లలు తినే ఆహార పదార్థాల్లో కృత్రిమంగా తీపిని పెంచే సుక్రోజ్, ఫ్రక్టోజ్ వంటి పదార్థాలేవీ కలపరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. పసిపిల్లల ఆహారోత్పత్తుల్లో కృత్రిమ తీపి పదార్థాలు, అదనపు చక్కెర వుండరాదన్నది 2022 సంవత్సర ప్రధాన నినాదం కూడా. కానీ దురదృష్టమేమంటే మన దేశం వాటి వినియోగాన్ని అనుమతిస్తోంది. తమ చిన్నారులకు అవసరమైన ప్రొటీన్‌లు, విటమిన్లు, ఐరన్ తదితర పోషకాలు లభిస్తాయన్న ఆశతో తల్లులు సెరిలాక్ వంటి ఉత్పత్తులను ఆశ్రయిస్తారు. గత అయిదేళ్లుగా సెరిలాక్‌లో కృత్రిమ తీపి పదార్థాల వాడకాన్ని 30 శాతం తగ్గించామని నెస్లే కంపెనీ తాజా వివాదం తర్వాత సంజాయిషీ ఇస్తోంది. మంచిదే. కానీ అసలు వాడరాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నప్పుడు ఈ తగ్గించటమేమిటి? ఇన్ని దశాబ్దా లుగా వాటిని ఎందుకు కొనసాగించినట్టు? ఇది తప్పించుకునే ధోరణి కాదా? నెస్లే సంస్థ సంగతలావుంచి అసలు మన దేశంలో అమ్ముడవుతున్న బహుళజాతి సంస్థల ఉత్పత్తుల్లో తగిన ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో చూసి నియంత్రించాల్సిన ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఐ) ఏమైనట్టు? ఎక్కడో స్విట్జర్లాండ్‌లోని స్వచ్ఛంద సంస్థలు వివిధ దేశాల్లో విక్రయించే సెరిలాక్ ఉత్పత్తుల నమూనాలను సేకరించి నిగ్గుతేల్చే వరకూ ఆ సంస్థ గాఢ నిద్రపోయిందా అనే సందేహం రావటం సహజం. పసివాళ్లకు అందించే ఆహారంలో పరిమితికి మించి చక్కెర లేదా ఉప్పు ఎక్కువైతే వారి ఆరోగ్యానికి ఎంతో హాని కలుగుతుందనీ, చిన్న వయసునుంచే తీపి పదార్థాలకు వారు అలవాటుపడతారనీ నిపుణులంటారు. ఈ పదార్థాలు ఊబకాయాన్ని పెంచుతాయని, పిల్లలు శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధ వ్యాధులు, కేన్సర్, మధు మేహంవగైరా వ్యాధులకు లోనవు తారని హెచ్చరిస్తారు. మన పిల్లల్లో ఇటీవలకాలంలో ఊబకాయం లక్షణం పెరుగుతున్నదని అనేక సర్వేలు గొంతు చించుకుంటున్నాయి కూడా. అయినా నియంత్రణ వ్యవస్థల చెవులకు సోకలేదు. ఒక అంచనా ప్రకారం కేవలం సెరిలాక్ అమ్మకాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా నెస్లే సంస్థ ఏటా వంద కోట్ల డాలర్ల (రూ. 8,400 కోట్లు)కుపైగా ఆర్జిస్తోంది. ఇందులో భారత్, బ్రెజిల్ దేశాల వాటాయే 40 శాతం వుంటుందని అంటారు. ఇంతగా లాభాలొచ్చే ఉత్పత్తి విషయంలో తగిన జాగ్రత్తలు తీసు కోవాలనీ, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలనీ నెస్లేకు తెలియదా? పోనీ అన్నిచోట్లా ఇలానే చేస్తే అజ్ఞానమో, నిర్లక్ష్యమో అనుకోవచ్చు. కానీ ధనిక దేశాల్లో ఒకరకంగా, వర్ధమాన దేశాల్లో మరో విధంగా ద్వంద్వ ప్రమాణాలు పాటించటం ఏ వ్యాపార నీతి? ఆహార ఉత్పత్తులు, శీతల పానీయాలు తదితరాల విషయంలో ఏమరుపాటు పనికిరాదు. వాటిని ఎప్పుడో ఒకసారి పరీక్షించి చూసి వదిలేయకూడదు. నిర్ణీత కాలపరిమితుల్లో నిరంతరం వాటి నమూనాలను పరీక్షిస్తూ వుండాలి. మనం తినే తిండి ఆరోగ్యదాయకమేనా, సురక్షితమేనా అని మాత్రమే కాదు... ఉత్పత్తిదారు చెప్పుకుంటున్నవిధంగా అందులో పోషకాలున్నాయో లేదో గమనించాలి. ప్రమాణాలకు అనుగుణంగా లేనివాటిని నిర్దాక్షిణ్యంగా మార్కెట్ నుంచి తొలగించాలి. ప్రపంచంలో చైనా తర్వాత మన దేశమే అతి పెద్ద మార్కెట్. అందుకే బహుళజాతి సంస్థలు సినీతారలనూ, క్రీడా దిగ్గజాలనూ తమ బ్రాండ్ అంబాసిడర్లుగా రంగంలోకి దించి ప్రకటనలతో ఊదరకొడుతూ అచిరకాలంలోనే లాభాల బాట పడుతుంటాయి. ఆ ఉత్పత్తుల్ని వాడటం ఆధునికతకూ, ఉత్తమాభి రుచికీ నిదర్శనమని బ్రాండ్ అంబాసిడర్లు చెప్తే మోసపోవటానికి మన మధ్యతరగతి ఎప్పుడూ సిద్ధంగా వుంటుంది. 2015లో మ్యాగీ నూడిల్స్‌లో అత్యంత హానికరమైన సీసం, మోనోసోడియం గ్లూటామేట్ వంటి పదార్థాలున్నాయని వెల్లడైనప్పుడు గగ్గోలైంది. తీరా తొమ్మిదేళ్లు గడిచాక జాతీయ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కమిషన్ మ్యాగీ నూడిల్స్ విషయంలో కేంద్రం నిర్ణయం సరికాదని ఈనెల మొదటివారంలో తోసిపుచ్చింది. నెస్లేకు క్లీన్‌చిట్ ఇచ్చింది. భవిష్యత్తులో సెరిలాక్ విషయంలోనూ ఇదే జరుగుతుందా? ఇతరత్రా అంశాల మాటెలావున్నా హానికారక ఆహార పదార్థాలు మార్కెట్‌లోకి రాకుండా చూడాల్సిన కనీస బాధ్యత తమకున్నదని కేంద్ర ప్రభుత్వం గుర్తించటం అవసరం.

# ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్లను



న్యూఢిల్లీ : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్లనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు.

**ఇది డిస్ట్రబింగ్ ట్రెండ్...**

నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్ట్రబింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు.

**తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొనండి...**

"పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలి. ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి. ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి" అంటూ వెంకయ్య నాయుడు కోరారు.

# రూట్ మార్చిన కేంద్రం.. ఇక మేడ్ ఇన్ ఇండియా.. మళ్లీ అధికారంలోకి రాగానే..!

న్యూఢిల్లీ : మనం విదేశీ గాడ్జెట్స్ కొన్నప్పుడు వాటిపై మేడిన్ చైనా, మేడిన్ జపాన్ వంటివి చూస్తుంటాం.. అలాగే ఇండియాకి.. మేడ్ ఇన్ ఇండియా అనే ముద్ర ఉంది. కానీ. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. మేక్ ఇన్ ఇండియా అనే నినాదం అందుకొని.. మేడ్ ఇన్ ఇండియాని పక్కన పెట్టింది. ఐతే.. ఇది ఇండియాలోనే తప్ప.. అంతర్జాతీయంగా గుర్తింపు పొందలేదు. తాజాగా కేంద్రం మళ్లీ మేడ్ ఇన్ ఇండియాపై ఫోకస్ పెడుతోంది. మళ్లీ అధికారంలోకి వచ్చి.. మొదటి 100 రోజుల్లోనే మేడ్ ఇన్ ఇండియా స్కీమ్ ప్రారంభించాలి అనుకుంటోంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్టరింగ్, ఫార్మాస్యూటికల్స్, టెలికం, నెట్‌వర్క్ ప్రొడక్టులపై మేడ్ ఇన్ ఇండియా ముద్ర వేస్తుందని తెలుస్తోంది. అలాంటి ఉత్పత్తులను విదేశాలకు పంపుతూ.. వాటిపై మేడ్ ఇన్ ఇండియా ముద్రను వెయ్యడం ద్వారా.. ఇండియా స్థాయిని అంతర్జాతీయంగా పైకి తేవాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. కేంద్రం 2014లో తెచ్చిన మేక్ ఇన్ ఇండియాకి అదనపు స్కీమే ఈ మేడ్ ఇన్ ఇండియా. ఇప్పటికే ఈ లేబుల్ ఎలా ఉండాలి, ఎంత సైజ్ ఉండాలి, ఏయే ఉత్పత్తులపై వెయ్యాలి వంటి అంశాలపై లోతైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. దీన్ని ఇప్పటికే స్టీల్ రంగంలో విజయవంతంగా అమలుచేశారు. ఈ సంవత్సరం జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యలో ఈ స్కీమ్‌ని అమల్లోకి తేవాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పథకాన్ని పైలట్ పథకంగా గతేడాది నవంబర్‌లో కేంద్రం అమలుచేసింది. ఇందుకోసం జిందాల్ స్టెయిన్ లెస్ స్టీల్, ప్రభుత్వ రంగ స్టీల్ అథార్టీ ఆఫ్ ఇండియా ని ఎంచుకుంది. ఈ రెండు కంపెనీలు ఆల్రెడీ దీన్ని అమలు చేస్తున్నాయి. ఈ ఉత్పత్తులను విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు.



**ఎందుకీ మార్పు?**

కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి ఇండియాను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలనుకుంటోంది. అలాగే.. అంతర్జాతీయ స్థాయిలో ఇండియా స్టాండ్‌ని పెంచాలనుకుంటోంది. అలా జరగాలంటే.. మేడిన్ ఇండియా అనే బ్రాండ్‌కి గుర్తింపు పెరగాలి. తద్వారా భారత ఉత్పత్తులకు అంతర్జాతీయంగా సేల్స్ పెరిగే ఛాన్స్ ఉంటుంది. అదే సమయంలో వాటి కాలిటీ విషయంలో రాజీ పడకుండా చూసుకోవాలి. ఇవన్నీ గమనిస్తూ కేంద్రం మేడ్ ఇన్ ఇండియా స్కీమ్ తేబోతున్నట్లు తెలుస్తోంది.

# యో ఫిష్ ట్యాంకుల్లో తక్కువ ఖర్చుతో.. చేపల సాగు!



అమరావతి : బయో ఫిష్ ట్యాంకులు.. తమిళనాడులో చిన్న, సన్నకారు చేపల రైతులకు ఈ చిన్నపాటి కృత్రిమ చెరువులు ఆక్వా సిరులు కురిపిస్తున్నాయి. చేపల పెంపకంలో అనుభవం లేని వారు కూడా మత్స్య శాఖ వద్ద శిక్షణ పొంది తక్కువ పెట్టుబడితో, కొద్దిపాటి చోటులో బయో ఫిష్ ట్యాంకులను ఏర్పాటు చేసుకుంటూ కుటుంబ ఆదాయాన్ని పెంపొందించుకుంటున్నారు. ఇనుప మెష్‌లో టార్పాలిన్ వేసి, అందులో నీటిని నింపి చేపలు పెంచుతున్నారు. తక్కువ నీటితోనే చేపల పెంపకం చేపట్టగలుగుతున్నామని రైతులు చెబుతున్నారు. ఒక్కో బయో ఫిష్ ట్యాంకులో 450 తిలాపియా, లాబ్‌స్టర్ వంటి చేపలను పెంచుతున్నారు. ఇంటి దగ్గరే రెండు ట్యాంకులు పెట్టుకొనివెయ్యి చేపల వరకు పెంచుతున్నారు. దీనిపైన వల కప్పి కొంగలు, కాకుల నుంచి చేపలను రక్షించుకుంటున్నారు. మహిళలకు 60%, పురుషులకు 40% సబ్సిడీతోపాటు లబ్ధిదారులకు తమిళనాడు మత్స్య శాఖ తగిన శిక్షణ కూడా ఇవ్వటంతో ఆక్వా రంగంలో పూర్వానుభవం లేని వారు కూడా ఆసక్తి చూపుతున్నారు.

# వందేళ్ల చరిత్ర గలిగిన అలీగఢ్ విశ్వవిద్యాలయానికి తొలి మహిళా వీసీ!

అమరావతి : వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అలీగఢ్ ముస్లీం విశ్వవిద్యాలయానికి తొలి మహిళ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ నైమా ఖాతూన్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో విద్యామంత్రిత్వశాఖ ఖాతూన్‌ని వీసీగా నియమించింది. దీంతో అలీఘఢ్ విశ్వవిద్యాలయం మహిళా వైస్ ఛాన్సలర్‌ని కలిగి ఉన్న మూడవ కేంద్రీయ విశ్వవిద్యాలయంగా అవతరించింది. ఈ విశ్వవిద్యాలయం 123 ఏళ్ల చరిత్రలో ఈ పదవికి నియమితులైన తొలి మహిళ ఖాతూన్. అయిదేళ్ల పాటు ఆమె ఈ బాధ్యతల్లో కొనసాగుతారు. నైమా ఖాతూన్ అలీగఢః విశ్వవిద్యాలయం నుంచే మనస్తత్వ శాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1988లో అదే విభాగంలో లెక్చరర్‌గా తన ప్రస్థానం ప్రారంభించారు. క్రమంగా ఏప్రిల్ 1998లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ఆ తర్వాత 2006లో పూర్తి స్థాయిలో ప్రొఫెసర్‌గా మారారు. ఆమె డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్, చైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. ఆమె సైకాలజీ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్‌గా, చైర్‌పర్సన్‌గా పనిచేయడాని కంటే ముందు 2014లో మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించారు. అలాగే ఆమె నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ రువాండా, సెంట్రల్ ఆఫ్రికాలో ఒక ఏడాది పాటు ప్రొఫెసర్‌గా బోధించారు. ఆమె అలీగఢ్ విశ్వవిద్యాలయంలో వివిధ అడ్మినిస్ట్రేటివ్ పాత్రలలో కూడా పనిచేశారు, రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్, డిప్యూటీ ప్రొక్టర్, ఇందిరా గాంధీ హాల్ అండ్ అబ్దుల్లా హాల్ రెండింటిలోనూ ప్రొవోస్ట్‌గా పనిచేశారు. ఆమె సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్, ఢిల్లీ, అలీగఢ్ విశ్వవిద్యాలయాల్లో డాక్టోరల్ వర్క్ నిర్వహించారు. అంతేగాక తన పరిశోధన పత్రాలను యూనివర్శిటీ ఆఫ్ లూయిస్‌విల్లే , యూనివర్శిటీ ఆఫ్ ఆల్బా యూలియా (రొమేనియా), చులాలాంగ్‌కార్న్ విశ్వవిద్యాలయం (బ్యాంకాక్), ఇస్తాంబుల్ (టర్కీ స్టన్ రెండింటిలోని హెూలింగ్స్ సెంటర్‌లో సమర్పించారు. అంతేగాదు నైమా రచయిత, పరిశోధకురాలిగా రెండు పుస్తకాలను కూడా రచించారు. అలాగే ఆమె రచించిన క్లినికల్, హెల్త్, అప్లైడ్ సోషల్, ఆధ్యాత్మిక సైకాలజీ వాటికి సంబంధించిన బెస్ట్ గర్ల్ అవార్డు వరించింది.



# సూరత్‌లో బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంపై రాహుల్ గాంధీ స్పందన

హైదరాబాద్: సూరత్ లోక్ సభ నియోజకవర్గం ఏకగ్రీవం కావడంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలేశ్ కుంభానీ నామినేషన్ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. ఆ పార్టీ డమ్మీ అభ్యర్థి సురేశ్ నామినేషన్ను కూడా తిరస్కరించారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఉపసంహరించుకున్నారు. దీంతో బీజేపీ అభ్యర్థి ముఖేశ్ దలాల్ ఏకగ్రీవమయ్యారు. ఈ అంశంపై రాహుల్ స్పందించారు. ఇదీ నియంత నిజమైన ముఖం అంటూ విమర్శించారు. ప్రాథమికంగా ప్రతిపాదకుల సంతకంలో వ్యత్యాసాలను గుర్తించడంతో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లను జిల్లా రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. దీంతో నియంత నిజ స్వరూపం మరోసారి దేశం ముందు వెల్లడైందంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. 'దేశం ముందు మరోసారి నియంత అసలు 'ముఖం' బయటపడింది. ప్రజానాయకుడిని ఎన్నుకునే హక్కును హరించివేయడం ద్వారా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడంలో మరో అడుగు వేశారు. అందుకే మరోసారి చెబుతున్నాను ఇది కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఎన్నికలు కాదు, దేశాన్ని రక్షించే ఎన్నికలు, రాజ్యాంగాన్ని పరిరక్షించే ఎన్నికలు.' అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మరోవైపు, సూరత్‌లో తమ అభ్యర్థుల నామినేషన్ను తిరస్కరించడంపై కోర్టుకు వెళతామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. సూరత్ గెలుపు మ్యాచ్ ఫిక్సింగ్ అని విమర్శించింది.

# ఒక రైలు తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది?

అమరావతి : భారతదేశంలో రైళ్లను చేసే కంపెనీలు చాలా ఉన్నాయి. ఐసీఎఫ్, బీహెచ్ఈఎల్ ఝాన్సీ, బనారస్ లోకోమోటివ్ వర్క్స్, రైల్ కోచ్ ఫ్యాక్టరీ ఇలా చాలా కంపెనీలు ఉన్నాయి. ఒక రైలుని తయారు చేయడానికి అయ్యే ఖర్చు టైప్ ఆఫ్ ట్రెయిన్ మీద ఆధారపడి ఉంటుంది. ఈ రైళ్లలో రెండు రకాల కోచ్ లు ఉంటాయి. ఒకటి ఎల్హెచ్బీ కోచ్ లు, రెండు ఐసీఎఫ్ కోచ్ లు. ఈ బోగీల్లో స్లీపర్ క్లాస్, జనరల్ క్లాస్, ఏసీ, పార్సిల్, లగేజ్ అండ్ బ్రేక్ వ్యాన్ అని రకాలు ఉంటాయి. ఐసీఎఫ్ అంటే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ. ఇది చెన్నైలో ఉంది. ఇండియాలో మొట్టమొదటిసారిగా ప్రారంభమైన ఫ్యాక్టరీ. ఈ కంపెనీ తయారు చేసే ఒక స్లీపర్ క్లాస్ కోచ్ కి 80 లక్షలు, జనరల్ క్లాస్ బోగీకి 70 లక్షలు, ఏసీ బోగీకి కోటిన్నర నుంచి రెండు కోట్లు, పార్సిల్ వ్యాన్ బోగీకి 50 లక్షలు, లగేజ్ అండ్ బ్రేక్ వ్యాన్ కి 65 లక్షలు ఖర్చు అవుతుంది. ఒక రైలులో ఉండే కోచ్ లను బట్టి, కోచ్ రకాన్ని బట్టి ఆ రైలు విలువ అనేది ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఐసీఎఫ్ కోచ్ లు 24 అనుకుంటే అందులో 10 స్లీపర్ క్లాస్ లు, 4 జనరల్ కోచ్ లు, 8 ఏసీ కోచ్ లు, 2 లగేజ్ అండ్ బ్రేక్ వ్యాన్ కోచ్ లు ఉంటాయి. వీటితో పాటు ఒక ఇంజిన్ ఉంటుంది. మొత్తం వీటి ధర కలిపిస్తే.. 50 కోట్ల నుంచి 60 కోట్ల వరకూ ఉంటుంది. ఇక ఎల్హెచ్బీ అంటే లింక్ హాఫ్ మన్ బాష్ కంపెనీ. ఇది జర్మనీకి చెందిన రైలు మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ. ఇండియన్ రైల్వేస్ కోసం ప్యాసింజర్ బోగీలను తయారు చేస్తుంటుంది. ఇది ఐసీఎఫ్ తో పోలిస్తే అడ్వాన్స్డ్ టెక్నాలజీతో వీటిని తయారు చేస్తారు. ఒక స్టాండర్డ్ ఎల్హెచ్బీ రైలులో 6 నుంచి 7 స్లీపర్ కోచ్ లు, 4 సాధారణ బోగీలు, 6 ఏసీ బోగీలు ఉంటాయి. 16, 18, 20, 22 కోచ్ లను కలిగి ఉంటాయి. వీటిని తయారు చేయాలంటే.. ఒక ఏసీ కోచ్ కి 2.5 కోట్లు.. నాన్ ఏసీ కోచ్ కి కోటి 50 లక్షలు ఖర్చు అవుతుంది. ఇంజిన్ కాస్ట్ వచ్చేసి 20 కోట్లు ఉంటుంది. 26 కోచ్ లు కలిగిన ఫుల్ ఏసీ రైలుని తయారు చేయడానికి 85 కోట్లు ఖర్చు కాగా.. 26 కోచ్ లు కలిగిన నాన్ ఏసీ రైలుని తయారుచేయడానికి 59 కోట్లు ఖర్చు అవుతుంది. ఇక 16 కోచ్ లు కలిగిన వందే భారత్ రైలుని తయారు చేయాలంటే 115 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. జీఎస్టీ కాకుండా ఈ రేటు. చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) జనరల్ మేనేజర్ ఏకే అగర్వాల్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. 16 కోచ్ లు కలిగిన వందే భారత్ రైలుని తయారు చేయడానికి 110 కోట్ల నుంచి 120 కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. ఎల్హెచ్బీ కోచ్ ధర ఒక్కొక్కటీ 2.5 కోట్లు ఉంటుందట. అదే లోకోమోటివ్ కాస్ట్ వచ్చేసి 12 కోట్ల నుంచి 15 కోట్లు ఉంటుందట. వచ్చే రెండేళ్లలో 200 వందే భారత్ రైళ్లని నడిపేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తుంది. దీనికి సంబంధించిన కాంట్రాక్ట్ ని టాటా స్టీల్ కంపెనీ తీసుకుంది. వందే భారత్ రైలు కోచ్ లు, సీట్లు తయారు చేస్తే కాంట్రాక్ట్ ని టాటా స్టీల్ కంపెనీ తీసుకుంది. ఈ కంపెనీ ఎల్హెచ్బీ కోచ్ లు, ట్రెన్ ప్యానల్స్, కిటికీలను కూడా తయారు చేస్తుంది. మొత్తంగా ఒక మామూలు రైలు పట్టాలెక్కాలంటే కనీసం 50 కోట్లు ఖర్చు అవుతుంది. అదే ఫుల్ ఏసీ బోగీలున్న రైలు పట్టాలెక్కాలంటే కనీసం 85 కోట్లు ఖర్చు అవుతుంది. అదే ఏసీ, నాన్ ఏసీ కలిపి ఉన్నరైలు పట్టాలెక్కాలంటే 60 కోట్లు ఖర్చు అవుతుందన్న మాట. ఒక సినిమాకి ఒక స్టార్ హీరో తీసుకునే రెమ్యునరేషన్ కి రైలు వచ్చేస్తుందన్న మాట. ఇందుకే కాబోలు సూపర్ స్టార్ రజినీకాంత్ 3 ఏసీ కోచ్ లు కలిగిన చిన్నరైలుని ఇండియన్ రైల్వేస్ నుంచి కొనుగోలు చేశారు. ఈయన చెన్నైలోని కేలంబక్కంలో ఉన్న తన ఫామ్ హౌజ్ లో ఈ రైలు మీద తిరుగుతారు. ఆయనకు రైలు ప్రయాణం అంటే ఇష్టమట. మెట్రో రైలు బోగీ తయారు చేయాలంటే 7 కోట్ల నుంచి 8 కోట్లు అవుతుందట. బల్క్ ఆర్డర్ ఇస్తే కనుక 4 కోట్ల నుంచి 6 కోట్లు అవుతుందట. అంటే మెట్రో రైలులో ఉండే 3 బోగీలకు 21 కోట్ల నుంచి 24 కోట్లు ఖర్చు అవుతుందన్నమాట. మరి ఒక రైలుని తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో తెలిసింది కదా.

# బాపట్లలో పసుపు సునామి !!

- గెలుపు ఖాయం అంటున్న తెలుగు తమ్ముళ్ళు !!
- ఇంత కంటే ఘనంగా జూన్ 4న విజయోత్సవ ర్యాలి నిర్వహిస్తామంటున్న తెలుగు నాయకులు !!



రాయల్ జర్నలిజంబాపట్ల: బాపట్లలో పసుపు రంగుతో సునామి సృష్టించారు వేగేశన నరేంద్ర వర్మ. బాపట్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్ధిగా శాసనసభ ఎన్నికల బరిలో నిలిచినా వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. తొలుత పిట్టలవాని పాలెం మండలం అల్లురులోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిట్టలవానిపాలెం నుండి బయలుదేరి కర్లపాలెం మీదుగా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల మరియు పాత బస్ స్టాండ్ వరకు చేరుకున్నారు. ఆయన వస్తున్న దారి మొత్తం మహిళలు పెద్ద ఎత్తున విజయ హారతులు, పూల మాలలు మరియు హజా మాలలతో నరెంద్రవర్మ కు తమ మద్దత్తు తెలిపారు. వందలాది ద్విచక్ర వాహనాలు, బానాసంచాలతో మరియు డి.జే ల ధ్వనులతో నియోజకవర్గం మొత్తం హెూరెత్తి పోయింది. భారీ ర్యాలి నడుమ బాపట్ల తహసిల్దార్ కార్యాలాయానికి చేరుకొని తన నామినేషన్ దాఖలుచేశారు. ఈ నామినేషన్ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గం మొత్తం పచ్చజండాలు, పసుపు రంగు వస్త్రాలు ధరించిన తెలుగు తమ్ముళ్ళు, తెలుగు మహిళలతో కిక్కిరిసి పోయాయి. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా మాజీ ఎంఎల్సి అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని నరెంద్రవర్మ కు మద్దత్తుగా నిలిచారు. ఈ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అందరి ఆశీసులతో నరెంద్రవర్మ తన నామినేషన్ వేయడం జరిగిందన్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. అల్లూరు లక్ష్మి నరసింహ స్వామి ఆశీసులు తీసుకొని ఈ నామినేషన్ ప్రక్రియ మొదలు పెట్టడం ఒక మంచి సంప్రదాయం అన్నారు. నరెంద్రవర్మ యొక్క నాలుగవ సెట్ నామినేషన్ కు మొదటి ప్రపోజర్ గా తానే ఉండి నరెంద్రవర్మకు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎలాగైనా గెలవాలనే దృక్పధంతో షుమారు 25 కిలోమీటర్ల సుధీర్గ ర్యాలిలో వేలాది మందిగా ప్రజలు పాల్గొని నరెంద్రవర్మకు మద్దత్తు తెలియజేయడం జరిగిందన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా యువత కేరింతలతో ఈ నామినేషన్ కార్యక్రమానికి పాల్గొనడం జరిగిందన్నారు. 2014, 2019






ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని, ఆనాడు చేసిన తప్పులను సరిదిద్దుకొని నష్టాన్ని బర్తి చేసేందుకు తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు ఉర్రూతలూగుతున్నారన్నారు. ఇప్పటి నుండి ప్రత్యర్ధులు ప్రలోభాలు, బెదిరింపులకు శ్రీకారం చుట్టడం మొదలు పెడతారని, వాటన్నిటికి తట్టుకొని నిలబదితేనే గెలుపు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తనతో పాటుగా నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంఎల్సి అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన-బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి ఆశీసులు, అండదండలతో విజయవంతంగా నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. బాపట్ల లో ఈసారి ఎలాగైనా గెలవాలనే కసితో ప్రజలు ఎంతో ఉత్సాహంతో కేరింతలు కొడుతూ తమ మద్దత్తు ను తెలియజేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో అతి స్వల్ప తేడాతో అన్నం సతిష్ ప్రభాకర్ ఓడిపోవడం జరిగిందని, అయినప్పటికీ తాను తన మద్దతును తెలియజేయడం ఎంతో సంతోషం అన్నారు. గత నాలుగు పర్యాయాలుగా ఓడిపోతూనే ఉండటంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజల్లో కుడా కసి పెరిగిందన్నారు. అధికారం లేకుండానే రాజకీయాలకు అతీతం గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రజలకు మరింత సేవ చేయాలనే ఆలోచనతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లుగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించి నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలను అందించే అవకాశాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమం లో బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి కృష్ణ ప్రసాద్, తాతా జయప్రకాశ్ నారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం-బిజెపి-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో పుస్తకాలకు పట్టం కట్టాలి



రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 23 : ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో పుస్తకాలకు పట్టం కట్టాలని గ్రంథాలయ అధికారి శివాజీ గణేషన్ అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా మంగళవారం భావపురి పుస్తకోద్యమ సమితి ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి శివాజీ గణేషన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం మన జీవితాల్లో భాగం కావాలన్నారు. పుస్తకాలు మనల్ని ఉల్లాసపరుస్తాయని వివరించారు. మనకు ధైర్యాన్ని ఇస్తాయని, మనల్ని ఉత్తేజ పరుస్తాయి. మనలో ప్రేరణ కల్గిస్తాయన్నారు. జీవితాన్ని విడమర్చి చెబుతాయని తెలిపి పిల్లలతో పుస్తకాలు చదువుతామని ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు డాక్టర్ పి సి సాయిబాబు, కార్యదర్శి జీవీ, నటుడు నాగేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి

### అన్నమయ్య జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎన్. కొండయ్య



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) ఏప్రిల్ 23 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వర మెరుగైన సేవలు అదించాలని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సూచించారు సోమవారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఆసుపత్రిలో మందుల పంపిణీ ల్యాబ్ పరీక్షలు విధానాలు ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్ మరియు అవుట్ పేషెంట్ రోగులు తనిఖీ చేశారు ఆసుపత్రిలో సేవలు గురించి రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కొండయ్య డిఎంహెచ్వో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వర మెరుగైన సేవలు అందించాలని రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కఠన చర్యలు తీసుకుంటామని అని అన్నారు ప్రజలలో వేసవి ఎండలు వడదెబ్బ గురించి నివారణ చర్యలు పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు కాన్పులు ఆసుపత్రిలో జరిగేలాగా చూడాలని కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దయ్య ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అల్లాబకష్ అర్ధాంగి చాన్ బేగం



రాయల్ జర్నలిజం( రాయచోటి ) ఏప్రిల్ 23 : మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు నగదు బదిలీ. ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం. మీ పిల్లలకు ఉచిత విద్య కేజీ టు పీజీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చదివిస్తుందని రాయచోటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అల్లాబకష్ అర్ధాంగి షేక్ చాన్ బేగం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పురవీధుల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది దేశంలో ఇంతవరకు, ఏ రాష్ట్రంలో ఏ పార్టీ కూడా అమలు చేయలేదు. అలాంటిది మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 9 ది గ్యారెంటీలు ఈ పథకాన్ని అమలు చేస్తాం. వృద్ధులకు, వితంతువులకు నెలకు 4000 పెన్షన్, వికలాంగులకు నెలకు 6000 పెన్షన్, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అల్లాబకేష్ ఈ పథకం అమలు కావాలి అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రజల హస్తం గుర్తుపై ఓటు వేయాలి కాబట్టి రాబోవు ఎన్నికల్లో హస్తం గుర్తు మీద ఓటు వేసి కాంగ్రెస ను అధికారంలోకి తీసుకు రండి కాంగ్రెస్ 9 గ్యారంటీలు పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లా బకష్ (సీఎల్పీ) కు ఒక అవకాశం ఇవ్వండి అని చెప్పి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిసిసిచీఫ్ సెక్రటరీ అమీర్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీ ఖాన్, సేవల అధ్యక్షులు అమీర్ భాష, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, మండల అధ్యక్షులు నూరుల్లా పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ జిల్లా సెక్రెటరీ బషీర్ అహ్మద్ పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్..

### తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నేత న్యాయవాది ఆజ్మతుల్లా



రాయల్ జర్నలిజం(రాయచోటి ) ఏప్రిల్ 23 : రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, ప్రముఖ డాక్టర్ విద్యాధర్ ల ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మల్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి అర్ధాంగి మండిపల్లి హరిత రెడ్డి సమక్షంలో వైసిపి నేత ప్రముఖ న్యాయవాది వి. అజ్మతుల్లా మంగళవారం కండువా కప్పుకుని టిడిపి తీర్థ పుచ్చుకున్నారు. దీంతో వైసిపికి షాక్ తగిలింది. ఈ సందర్భంగా అజ్మతుల్లా మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు నన్ను ఆనాడే ఆకర్షించాయని, టిడిపి అందించిన సుపరిపాలన ఇంకా మరువలేకున్నా నని అన్నారు. టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తాననిఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ లు దర్బార్ బాషా, రవీంద్రనాయుడు, మాజీ కౌన్సిలర్ బొగ్గులు భాష, వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మి ప్రసాద్, తరుగు నాగరాజ, ఎస్ పాలకొండ రాయుడు, నూనె లక్ష్మీనారాయణ, మాసాపేట శేఖర్, శీను, గొల్లపల్లి రవి, అల్లా బకష్, ఇబ్రహీం, షబ్బీర్, ట్రాక్టర్ పీరు, టిడిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ నామినేషన్ దాఖలు



రాయల్ జర్నలిజం( రాయచోటి ) ఏప్రిల్ 23 : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా మంగళవారం 128- రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ మైనార్టీ నేత, ఆడిటర్ పఠాన్ మన్సూర్ అలీఖాన్ ఇండిపెండెంట్ అభ్యర్థి గా నామినేషన్ పత్రాలను మైనార్టీ నేతలు దర్బార్ భాష, యహియా బాషా లతో కలిసి రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాయచోటి పట్టణ పుర ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ జరిగిందని అందరూ తమ విజయానికి సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా పోలేరమ్మ అమ్మవారికి లక్ష మల్లెల పూజ



రాయల్ జర్నలిజం(కాకుమాను) ఏప్రిల్ 23 : మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ముందుగా జరుగు అమ్మవారికి లక్ష మల్లెల పూజా కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 30వ తేదీన శ్రీ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా సినిమాను మహెూత్సవం ఘనంగా జరగనున్నట్లు ఆలయ ఈవో సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పలు డిపోల నుండి బస్సులు నేరుగా కొండపాటూరు గ్రామానికి ఏర్పాటు చేసినట్లు, భక్తుల అవసరాల నిమిత్తం పలు శాఖల అధికారులతో మాట్లాడి, సమావేశమై అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని ఈవో సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ నరేష్ బాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించటం ఆకర్షణీయంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తమ విధులను నిర్వహించారు.

## పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది

రాయల్ జర్నలిజం( బాపట్ల ) ఏప్రిల్ 23 : అడవుల నిర్మూలన, సహజవనరుల దోపిడి యధేచ్చగా జరుగుచుండుటవల్ల భూగోళం వేడెక్కి, జీవ మనుగడకే ముప్పు వాటిల్లు తుందని పర్యావరణవేత్త కె.రమణ కుమార్ అన్నారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సదర్భముగా సోమవారం ఎకో హౌస్ లో నిర్వహించారు. పర్యావరణం పై పిల్లల చే స్కిట్ ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా కె.రమణ కుమార్ మాట్లాడుతూ అనేక జంతు వృక్ష జాతులు అంతరించిపోతున్నాయన్నారు. గనుల తవ్వకం, పారిశ్రామిక కార్యకలాపాల వలన విష రసాయనాలు నేలలో కలిసిపోయి నేలను నిరుపయోగం చేస్తున్నాయని తెలిపారు. మానవ జీవనరంగాలన్నిటిలో ప్లాస్టిక్ భాగమైపోయిందని, విషపూరితమైన ప్లాస్టిక్ యొక్క సూక్ష్మ కణాలు మనం తినే ఆహారం ద్వారా, త్రాగే నీటి ద్వారా మన దేహంలోకి ప్రవేశించి క్యాన్సర్ తదితర భయానక అనారోగ్య సమస్యలకు కారణమౌతున్నాయన్నారు. విషపూరిత రసాయనిక గ్యాస్ లు వాతావరణంలోకి నిరంతరాయంగా విడుదలౌతు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో మన ఉదాసీనత భూమాత వినాశనానికి దారితీస్తుందని, ఇటువంటి కాలుష్యాల నుండి భూగోళాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్. భీమయ్య, మానవత అధ్యక్షులు డాక్టర్ బి.శరత్ బోస్ పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# మోడీ మాస్టర్ స్ట్రోక్ ఇచ్చినా.. భారత్ వ్యతిరేకికే మాల్దీవుల జై



న్యూఢిల్లీ : ఆ మధ్య లక్షద్వీప్ ప్రాంతానికి వెళ్లి.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యాటకంగా ప్రమోట్ చేశారు గుర్తుంది కదా.. అది మాల్దీవులకు ఎక్కడో కాలింది. ఫలితంగా వివాదాలు, భారతీయుల బైకాట్ నినాదాలు.. సీన్ కట్ చేస్తే భారత్ దూరం జరిగితే.. మాల్దీవులు చైనాకు దగ్గరయింది. అంతేకాదు చైనా ఏం చెప్తే అది చేసే స్థాయికి దిగజారింది. ఈ నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరించడమే కాదు, పలు వేదికల వద్ద పరోక్ష వ్యాఖ్యలు చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడి వ్యవహార శైలి పట్ల మాల్దీవుల ప్రతిపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అతడి పరిపాలనపై విమర్శలు చేశారు. అయితే ఇంత వ్యతిరేకత ఉన్నప్పటికీ మాల్దీవులలో జరిగిన ఎన్నికల్లో మహమ్మద్ ముయిజ్జు కు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పీఎన్సీ) భారీ మెజారిటీతో విజయం సాధించింది. మొత్తం 93 పార్లమెంటు స్థానాలు ఉన్న మాల్దీవులలో డబ్బే స్థానాలను పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ చేసుకోవడం విశేషం.. ఈ ఎన్నికలను ముయిజ్జు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.. ఎన్నికలను అటు చైనా, ఇటు భారత్ జాగ్రత్తగా పరిశీలించాయి. మాల్దీవుల పార్లమెంటును పీపుల్స్ మజ్లీస్ అని పిలుస్తారు. ఈ దేశంలో 93 నియోజకవర్గాలున్నాయి. ఆదివారం వీటికి పోలింగ్ నిర్వహించారు. పతం శిక్షణ టు బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు. మాల్దీవులలో మాత్రమే కాకుండా భారత్ లోని తిరువనంతపురం, శ్రీలంకలోని కొలంబో, మలేషియాలోని కౌలాలంపూర్ ప్రాంతంలో వీటిని ఏర్పాటు చేశారు. మొత్తం 2.84 లక్షల ఓటర్లు మాల్దీవుల ప్రాంతంలో ఉన్నారు. 70% పోలింగ్ నమోదయింది. ఈ ఫలితాలలో పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ మొత్తం 70 స్థానాలు గెలుచుకుంది. ఆ పార్టీకి సంబంధించిన మిత్ర పక్షాలు మూడు స్థానాలను దక్కించుకున్నాయి. ఇక మన దేశానికి అనుకూలమైన వ్యక్తిగా ఉంటే మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం మహమ్మద్ సోలి కి చెందిన మాల్దీవ్య డెమొక్రటిక్ పార్టీ కేవలం 15 స్థానాల వద్ద ఆగిపోయింది. గత ఎన్నికల్లో ఈ పార్టీ ఏకంగా 65 స్థానాలు దక్కించుకుంది. మాల్దీవులలో చిన్న చిన్న ద్వీపాలు కలిపి మొత్తం 1,192 ప్రాంతాలు ఉన్నాయి. ఇవన్నీ 800 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్నాయి. తెలుపు రంగు సముద్రపు తీర్థాలు, రిసార్ట్ లతో అద్భుతంగా ఉండే ఈ ప్రాంతం.. హిందూ మహాసముద్రంలో పలు రాజకీయాలకు వేదికగా మారిపోయింది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు దేశంపై భారత్ పెత్తనాన్ని తగ్గించేందుకు తీవ్రంగా కసరత్తు చేశారు. చైనాతో స్నేహాన్ని పెంచుకున్నారు. ఇటీవల ఆ దేశంలో పర్యటించి పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు. అంతేకాదు చైనా దేశానికి చెందిన పలు కంపెనీలకు ముఖ్యమైన కాంట్రాక్టులు కేటాయించారు. అంతేకాదు మాల్దీవుల నుంచి భారత సైన్యాన్ని వెనక్కి వెళ్ళిపోవాలని గడువు కూడా విధించారు. దీంతో భారతదేశానికి చెందిన సైన్యం వెనక్కి వచ్చింది. దీంతో ప్రతిపక్షాలు ముయిజ్జు వ్యవహార శైలి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశాయి. చివరకు మాట మార్చి ముయిజ్జు తమ దేశానికి భారత్ నుంచి ఆర్థిక సహాయం చాలా ముఖ్యమని పత్తిత్తు కబుర్లు చెప్పారు.

# 80 సార్లు కంపించిన భూమి.. చిగురుటాకులా వణుకుతున్న తైవాన్

తైపీ: తూర్పు ఆసియా దేశం తైవాన్‌ను వరుస భూకంపాలు కుదిపేస్తున్నాయి. గత అర్ధరాత్రి గంటల వ్యవధిలోనే 80 సార్లు భూమి కంపించగా.. జనాలు భయంతో రోడ్ల మీదకు పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడిపారు. ప్రస్తుతం అక్కడ ప్రకంపనలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. భూకంపాల ధాటికి కొన్ని భవనాలు నేలమట్టం కాగా, ప్రాణ నష్టంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఏప్రిల్ తొలివారంలో ఈ ద్వీపదేశం భారీ భూకంపం ధాటికి వణికిపోయిన సంగతి తెలిసిందే. తైవాన్ తూర్పు ప్రాంతమంతా సోమవారం రాత్రి నుంచి మంగళవారం వేకువఝాము దాకా భూమి కంపించింది. భారీ ప్రకంపనల ధాటికి రాజధాని తైపీలో భవనాలు ఊగిపోయాయి. భూకంప కేంద్రం హువాలిన్‌లో నమోదు అయ్యిందని, ఇప్పటి వరకు పదుల సంఖ్యలో ప్రకంపనలు నమోదు అయ్యాయని, వాటిల్లో రిక్టర్ స్కేల్‌పై 6.3 తీవ్రత అధికంగా నమోదు అయ్యిందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అయితే.. ఏప్రిల్ 3వ తేదీన ఈ ప్రాంతంలోనే భూకంప కేంద్రం నమోదు కాగా.. రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి పలు భవనాలు నేలమట్టం అయ్యాయి. ఏప్రిల్ 3 నాటి భూకంపం ధాటికి ఏకంగా ఫ్లైఓవర్, వంతెనలే ఊగిపోయాయంటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయితే అదృష్టవశాత్తూ తక్కువ ప్రాణం



నష్టం(14 మంది మరణించారు) సంభవించింది. అయితే అప్పటి నుంచి తరచూ ఆ దేశంలో భూమి కంపిస్తూనే వస్తోంది. రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉండడంతో తైవాన్ భూకంపాలు తరచూ సంభవిస్తుంటాయి. 1993లో రిక్టర్ స్కేల్‌పై 7.3 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా.. 2,000 మంది మరణించారు. ఆ తర్వాత 2016లో ఆ దేశం దక్షిణ ప్రాంతంలో సంభవించిన భూకంపం ధాటికి 100 మంది మరణించారు. ప్రాణ నష్టం సంగతి పక్కనపెడితే ఏప్రిల్ 3వ తేదీన సంభవించిన భూకంపం తైవాన్‌లో పాతికేళ్ల తర్వాత సంభవించిన భారీ భూకంపంగా నమోదు అయ్యింది.

# రోజూ మనం ఎంత నీరు తాగాలి?



అమరావతి : వేసవిలో చిన్నా, పెద్ద తగినంత నీరు తాగాలి. దాహం వేసినప్పుడు దప్పిక తీర్చుకోవడం కాదు. తరచూ కొంత పరిమాణంలో నీటిని తాగుతూ ఉండాలి. ఇలా చేస్తూ ఉంటే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల సంభవించే అనేక సమస్యల నుంచి బయటపడొచ్చు. అయితే శరీరానికి తగినంత హైడ్రేషన్ ఎందుకు అవసరం? శరీరానికి ఎంత నీరు అవసరం? నీటి ప్రయోజనాలు నీరు తాగడానికి ఆసక్తి లేనప్పుడు ఏం చేయాలి? వంటి విషయాలపై కనీస అవగాహన పెంచుకోవాలి.

నీరు ఎందుకు తాగాలి?

వేసవి కాలంలో చెమట ద్వారా శరీరం నుండి చాలా నీరు బయటికి పోతుంది. దీంతో శరీర సమతుల్యతకు అవసరమైన ఎలక్ట్రోలైట్‌లను కోల్పోతుంది. ఎలక్ట్రోలైట్‌లు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం, చల్లబరచడం అనే సహజ ప్రక్రియలో ఉపయోగపడతాయి. వీటిని కోల్పోవడం అంటే శరీరం వేడెక్కి, విపరీతమైన అలసట లేదా వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. సమయానికి చికిత్స చేయకపోతే ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావచ్చు. కోల్పోయిన నీటిని శరీరానికి తిరిగి అందించాలన్నా, నిర్జలీకరణాన్ని నివారించాలన్నా తగినంత నీటిని తీసుకోవడం అవసరం.

ఎంత నీరు తాగాలి?

వ్యక్తులు వారి వయస్సు, బరువు, లింగం, అనారోగ్యాలను బట్టి వేర్వేరు కొలతల్లో నీరు తీసుకోవాలి. ఎవరికి ఎంత నీరు కావాలి? రోజుకు ఎంత నీరు అవసరమో చూద్దాం.

పిల్లలు వయసుల వారీగా.. (రోజుకు)

4 – 8 ఏళ్ల మధ్య వయస్సు : 5 నుండి 6 గ్లాసులు లేదా 1000–1200 మి.లీ

9 – 13 ఏళ్ల మధ్య వయస్సు :7 నుండి 8 గ్లాసులు 1400 నుండి 1600 మి.లీ

14 – 18 ఏళ్ల మధ్య వయస్సు : 8 నుండి 11 గ్లాసులు లేదా 1600–2200 మి.లీ

పెద్దలు వయసుల వారీగా.. (రోజుకు)

మహిళలు (19, అంతకంటే ఎక్కువ వయసు) : 8–10 గ్లాసులు లేదా 1600 –2000 మి.లీ

పురుషులు (19, అంతకంటే ఎక్కువ వయసు): 8–13 గ్లాసులు లేదా 1600 – 2600 మి.లీ

పాలు ఇచ్చే స్త్రీలు: 10–15 గ్లాసులు లేదా 2000 నుండి 3000 మి.లీ

గర్భిణీలు: 10–11 గ్లాసులు లేదా 2000–2200 మి.లీ

మూత్రపిండ వ్యాధులు, మూత్ర నాళాల రుగ్మతలు లేదా ఇతర రుగ్మతలు ఉన్న వ్యక్తులు– వైద్యులు సూచించినట్లు నీటిని తీసుకోవాలి. ఈ పరిమాణం కూడా వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మూత్రం రంగు ముదురు పసుపు రంగులోకి మారడం నీటిని తక్కువగా తీసుకోవడానికి సంకేతం. కాబట్టి తగినంత నీటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి.

నీటి ప్రయోజనాలు

తరచూ తగినంత నీటిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కాకుండా ఉంటుంది. మలబద్ధకం బాధల నుంచి ఉపశమనం కలుగుతుంది. కిడ్నీలోని టాక్సిన్‌లను బయటకు పంపుతుంది. మొటిమలు, ఇతర చర్మ సమస్యల సంభవనీయతను తగ్గించవచ్చు. జీర్ణక్రియ ప్రక్రియకు తోడ్పడుతుంది. స్పష్టమైన, హైడ్రేటెడ్ ఛాయను ఇస్తుంది. శరీర ఉష్ణోగ్రత, రక్తపోటును నియంత్రిస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్ (సోడియం, పొటాషియం) సమతుల్యతను కాపాడుతుంది మూత్రాశయంలో బాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. కణజాలం, అవయవాలను రక్షిస్తుంది. అయితే ఈ నీటిలో దాదాపు 20 శాతం నీరు అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలు ద్వారా కూడా పొందవచ్చు.

నీరు తాగడానికి ఆసక్తి లేదా?

కొంతమందికి దాహం వేస్తే తప్ప మిగతా సమయంలో నీరు తాగే అలవాటు ఉండదు. ఈ అలవాటు అంత మంచిది కాదు. తగినంత హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడం చాలా కష్టం. ఈ సమస్యను బయటపడాలంటే నీటి శాతం అధికంగా ఉండే పానీయాలు తీసుకోవాలి.

మజ్జిగ : వేసవిలో శరీరాన్ని చల్లగా, హైడ్రేట్‌గా ఉంచడంలో మజ్జిగ బాగా సహాయపడుతుంది.

నిమ్మరసం : ఒక చల్లని గ్లాసు నిమ్మరసం రిఫ్రెష్, హైడ్రేటింగ్, శరీరానికి అవసరమైన విటమిన్ సిని కలిగి ఉంటుంది.

కొబ్బరి నీరు : లేత కొబ్బరి నీరు ఒక అద్భుతమైన బాడీ ఎలక్ట్రోలైట్ బ్యాలెన్సింగ్ ద్రావణం.

గ్రీన్ టీ : గ్రీన్ టీలో మన శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి అవసరమైన అనేక యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ప్రతిరోజూ మితమైన పరిమాణంలో తీసుకుంటే ఇది హైడ్రేషన్‌కు బాగా సహాయపడుతుంది.

పండ్ల రసాలు : సీజనల్ పండ్ల రసాలు అన్ని పోషకాలను కలిగి ఉంటాయి. తగినంత మొత్తంలో నీరు త్రాగలేని వారికి ఇది మంచి ప్రత్యామ్నాయం. (మధుమేహం లేని వారికి).

శరీరంలోని అన్ని అవయవ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి తగిన పరిమాణంలో నీరు తాగడం చాలా అవసరం.

# పోటీ నుంచి తప్పుకున్న శ్రీరాములు భార్య, రంగంలోకి గాలి జనార్దన్ రెడ్డి, వార్ వన్ సైడ్ కాదు, పోటీ !

న్యూఢిల్లీ : బళ్లారి లోక్‌సభ ఎన్నికలకు సమర్పించిన నామినేషన్ పత్రాల ఉపసంహరణ చివరి రోజు ఒక అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోగా 10 మంది అభ్యర్థులు తుది రంగంలో ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. కర్ణాటక మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు, బళ్లారి లోక్ సభ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి బళ్లారి శ్రీరాములు భార్య భాగ్యలక్ష్మి ఆమె నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు. ఏప్రిల్ 12వ తేదీ నుంచి ఏప్రిల్ 19వ తేదీ వరకు నామినేషన్లు సమర్పించారు. మొత్తం 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఏప్రిల్ 20వ తేదీన జరిగిన నామినేషన్ పత్రాల పరిశీలనలో 11 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించారు. నామినేషన్ పత్రాల ఉపసంహరణ రోజు స్వతంత్ర అభ్యర్థి బి. భాగ్యలక్ష్మి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. బళ్లారి లోక్‌సభ ఎన్నికల రెండో దశలో జరుగుతున్నాయి. ఇప్పుడు మాజీ మంత్రి శ్రీరాములు భార్య నామినేషన్ పత్రాలు వాపస్ తీసుకున్నారు. పార్టీలకతీతంగా శ్రీరాములు, రాములు భార్య భాగ్యలక్ష్మి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తన నామినేషన్ తిరస్కరణకు గురవుతుందనే భయంతో మాజీ మంత్రి శ్రీరాములు భార్య భాగ్యలక్ష్మి పార్టీయేతర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఎన్నికల అధికారులు ఇద్దరి నామినేషన్ పత్రాలను ఆమోదించారు. శ్రీరాములు నామినేషన్ పత్రాలు ఆమోదించడంతో ఆయన భార్య గొండారె భాగ్యలక్ష్మి తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకున్నారు.

# ముస్లింలే ఎక్కువ పిల్లలను కంటున్నారా..మోదీ,షా,యోగీ సంగతేంటి..?



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. మే 13న ఇటు ఏపీ అటు తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్‌కు రోజులు దగ్గరపడుతుండటంతో నాయకుల మధ్య మాటల తూటాలు గట్టిగా పేలుతున్నాయి. కొన్ని సార్లు ఆ మాటలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించేలా ఉంటున్నాయి. ఇక తాజాగా మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రధాని మోదీ పై చేసిన వ్యాఖ్యలు హెడ్‌లైన్స్‌లో నిలిచాయి. ఇంతకీ అక్బరుద్దీన్ ప్రధాని మోదీని ఎలా టార్గెట్ చేశారు..? హైదరాబాద్ నగరంలో లోక్‌సభ ఎన్నికల వేడి మామూలుగా లేదు. ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది. ఓవైపు కాంగ్రెస్ మరోవైపు బీజేపీ ఇంకోవైపు బీఆర్‌ఎస్‌లు అయితే హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మాత్రం మజ్లిస్ పార్టీ తనదైన ముద్ర వేస్తోంది. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏఐఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముస్లింలు ఇతర మతాల వారు కంటున్న పిల్లల గురించి ప్రస్తావిస్తూ ఒక్కింత హాట్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీ పిల్లల గురించి, అలాగే దేశంలోకి అక్రమంగా చొరబడుతున్న వారిగురించి ప్రస్తావించారు. దీనిపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఘాటు కౌంటర్ ఇచ్చారు.

**ముస్లింలు మాత్రమే కంటున్నారా..?**

ప్రధాని మోదీ పరోక్షంగా ముస్లింల గురించే ప్రస్తావించారన్న అక్బరుద్దీన్... కేవలం ముస్లింలు మాత్రమే పిల్లలను అధికంగా కంటున్నారా, ముస్లింలు మాత్రమే దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారా అంటూ ప్రశ్నించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయికి 7 మంది సోదరులు సోదరీమణులు ఉన్నారనే విషయం తెలుసా.. యోగీ తల్లిదండ్రులకు కూడా ఏడుగురు సంతానం ఉండగా.. అమిత్ షాకు కూడా ఏడుగురు సోదరసోదరీమణులున్నారని అక్బరుద్దీన్ స్పష్టం చేశారు. మోదీ తల్లి కూడా ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చిందని గుర్తుచేశారు.

**దేశానికి అందమైన కట్టడాలు**

దేశానికి చారిత్రక కట్టడాలుగా చెప్పుకుంటున్న తాజ్‌మహల్, కుతుబ్ మినార్, ఎర్రకోట, జామా మసీదు, చార్మినార్ నిర్మాణాలను ముస్లింలే నిర్మించారని చెప్పుకొచ్చారు. దేశాన్ని అందంగా సుందరంగా తీర్చిదిద్దిందే ముస్లింలు అని చెప్పిన అక్బరుద్దీన్.. తాము చొరబాటుదారులమని చెప్పడాన్ని తప్పుబట్టారు. ఈ దేశం తమదే అని ఇకపై కూడా భారత్ తమ దేశంగానే ఉంటుందని అన్నారు.

**అసలేం జరిగింది:** రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తోన్న ప్రధాని మోదీ ముస్లింలను ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోకి చొరబడేవారు ముస్లింలని చెబుతూ... ఇండియా కూటమి దేశంలోని సంపదను అధికంగా పిల్లలున్న ముస్లిం కుటుంబాలకు పంచేందుకు సిద్ధమైందనే వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు దేశ వనరులపై తొలి హక్కు ముస్లింలకే ఉంటుందన్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు, ముస్లిం సంఘాలు భగ్గుమన్నాయి. ముస్లింలపై మోదీ విషం కక్కుతున్నారని ప్రతిపక్షాలు, ఇతర ముస్లిం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రధాని మోదీ హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ మండిపడింది. మొత్తానికి ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఇటు దేశంలో అటు బయటదేశాల్లోను పెద్ద చర్చకే దారితీస్తున్నాయి. ఇప్పటికే తొలిదశ ఎన్నికలు పూర్తికాగా.. మిగతా విడతలు కూడా పూర్తయ్యేసరికి ఇంకెన్ని వివాదాస్పద వ్యాఖ్యలు ఈ రాజకీయనాయకులు చేస్తారో అని సామాన్య ప్రజలు, ఓటర్లు చర్చించుకుంటున్నారు.

# ఆ ఘటన కలచివేసింది: వైసీపీ సోషల్ మీడియా భేటీలో జగన్: విశాఖ కేంద్రంగా

అమరావతి : రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నేటికి 21వ రోజుకు చేరుకుంది. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లాలో కొనసాగుతోందీ బస్సు యాత్ర. ఈ ఉదయం ఎండాడ ఎంవీవీ సిటీ నుంచి ప్రారంభమైంది. మధురవాడ మీదుగా ఆనందపురానికి చేరుకున్నారు జగన్. అక్కడ చెన్నాస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా కార్యకర్తలతో జగన్ సమావేశం అయ్యారు. వారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్‌ఆర్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, విశాఖపట్నం లోక్‌సభ అభ్యర్థి బొత్స ఝాన్సీ, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ సహా పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులు దీనికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ కూటమిపై విమర్శలు గుప్పించారు. టీడీపీ– దాని మిత్రపక్షాలు సోషల్ మీడియాలో దిగజారి ప్రవర్తిస్తోన్నాయని అన్నారు. తనపై భౌతికంగా కూడా దాడులు చేయించారని పేర్కొన్నారు. వీటికి భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. వైఎస్‌ఆర్‌సీపీ గెలుపు విషయంలో దేవుడు ఇంకా ఏదో పెద్ద స్క్రిప్టే రాశాడని జగన్ వ్యాఖ్యానించారు. దేవుడి ఆశీస్సులు, ప్రజల అండదండలు తనకు తోడుగా ఉన్నాయని పేర్కొన్నారు. టీడీపీ కూటమి కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలు, మోసాలతో యుద్ధం చేస్తోన్నామని జగన్ చెప్పారు. ఈ యుద్ధంలో తాను ఒక్కడిని ఒకవైపు ఉంటే చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఇతర రాజకీయ పార్టీలు మరో వైపు ఉన్నాయని, ఒకే ఒక్కడిగా ఎన్నికల కురుక్షేత్రంలో దిగుతున్నానని జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము విజయానికి దగ్గరగా ఉన్నామనే అక్కసుతోనే దాడి తీవ్రతరం చేశారని అన్నారు. తెనాలిలో గీతాంజలిని దారుణంగా ట్రోల్ చేసి వేధించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ఎంత దిగజారిందో అనడానికి



గీతాంజలి ఆత్మహత్య ఘటనే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రధాన మీడియా లేకపోయినా సోషల్ మీడియా అంతా వైఎస్‌ఆర్సీపీకి అండగా ఉందని జగన్ చెప్పారు. ఈ ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ, 25కు 25 లోక్‌సభ సీట్లను గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారాయన. తమ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై దాడులు జరిగితే నేరుగా తనకు తెలిసేలా ఓ యాప్‌ను రూపొందించాలని, ప్రతివారం ఇలాంటి అంశాలు తన దృష్టికి తీసుకురావాలని వైఎస్ జగన్ ఈ సందర్భంగా సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ సజ్జల భార్గవకు సూచించారు. సోషల్ మీడియా ప్రతినిధులకు అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలిచిన తరువాత తాను విశాఖపట్నంలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని జగన్ పునరుద్ఘాటించారు. ఇక్కడి నుంచే పరిపాలన సాగిస్తాననీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రే స్వయంగా వచ్చి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తే– బెంగళూరు, హైదరాబాద్, చెన్నైతో పోటీ పడే స్థాయికి వెళ్తుందని అన్నారు. ఏపీకి డెస్టినేషన్‌గా విశాఖ ఆవిర్భవిస్తుందని చెప్పారు.

# రాముడిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..!

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాముడిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాముడు బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని చెప్పారు. కేటీఆర్ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. గత పదేళ్లలో గులాబీ పార్టీ తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ఓసారి.. పార్లమెంట్ ఎన్నికల ముందు ఓసారి మోసం చేస్తున్నారని అన్నారు. లోక్ సభ ఎన్నికలు రాగానే రుణమాఫీ చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. మొదటి సారి మోసపోతే నాయకుల తప్పని.. రెండోసారి మోసపోతే ప్రజల తప్పు అని అన్నారు. 111 జీవోను ఎత్తేసింది బీఆర్ఎస్ అని కేటీఆర్ గుర్తు చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. శ్రీరాముడు బీజేపీకి సొంతం కాదని.. రాముడు అందరి దేవుడని అన్నారు. బీజేపీ ఓడిపోయినా రాముడికి ఏం కాదన్నారు. మోడీ ప్రధాన మంత్రి అయినప్పుడు సిలిండర్ ధర రూ.400 ఉందన్నారు. ఈ రోజు సిలిండర్ ధర రూ.1200 ఉందన్నారు. అయితే ప్రస్తుతం గృహవినియోగ గ్యాస్ సిలిండర్ ధర రు. 900 నుంచి రూ.100 వరకు ఉంది.

# రిలయన్స్, జియోలో జగన్ పెట్టుబడి, ఐదేళ్లలో 41 శాతం పెరిగిన వైఎస్ జగన్ ఆస్తి

అమరావతి : ఏపీలో వివిధ పార్టీలో అభ్యర్థుల నామినేషన్లతో పాటు సమర్పిస్తున్న ఎన్నికల అఫిడవిట్లలో సంచలన విషయాలు కన్పిస్తున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ తరపున పులివెందులలో ఒక సెట్ నామినేషన్ దాఖలైంది.మరో సెట్‌ను స్వయంగా ఏప్రిల్ 25వ తేదీన జగన్ దాఖలు చేయవచ్చు. వైఎస్ జగన్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ వివరాలు ఓసారి పరిశీలిద్దాం.ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన మొత్తం ఆస్థుల విలువ 757.65 కోట్లుగా ఉంది. 2019 ఎన్నికల నాటికి ఆయన ఆస్థి విలువ 375 కోట్లుగా ఉంది. అంటే ఐదేళ్లలో 41 శాతం పెరిగింది. గత ఐదేళ్లలో వైఎస్ జగన్ ఆస్థి 154 కోట్లు పెరిగినట్టు అఫిడవిట్‌లో చూపించారు. ఇక కుటుంబ ఆస్థి 2019 నాటికి 510 కోట్లు కాగా ఇప్పుడు 247 కోట్లు పెరిగింది. వైఎస్ జగన్ పేరుతో 529 కోట్ల విలువైన స్థిర, చరాస్థులున్నాయి. కుటుంబంలో ఎవరికీ సొంతంగా కారు కూడా లేదట. చేతిలో ఉన్న నగదు కూడా కేవలం 7 వేల రూపాయలు.ఇక జగన్ ఇద్దరు కుమార్తెల పేరిట 51 కోట్ల ఆస్థులున్నాయి. ఐదేళ్ల క్రితం ఈ ఇద్దరి పేరిట 11 కోట్ల ఆస్థులున్నాయి. జగన్ భార్య భారతి పేరిట 124 కోట్ల ఆస్థి ఉంది. ఇక ఇడుపులపాయలో జగన్‌కు 35 ఎకరాల భూమి ఉంది. ఇడుపులపాయ, భాకరాపురం, బంజారాహిల్స్, సాగర్ సొసైటీలో ఆస్థులున్నాయి. వ్యవసాయేతర భూముల విలువ 46 కోట్లుగా అఫిడవిట్‌లో చూపించారు. ఇక వైఎస్ భారతి పేరిట 5.5 కోట్ల విలువ చేసే ఆరున్నర కేజీల బంగారం, వజ్రాలున్నాయి. అంతేకాకుండా వైఎస్ జగన్, వైఎస్ భారతి, కుమార్తెల పేరుతోల రిలయన్స్, జియో ఫైనాన్షియల్స్‌లో పెట్టుబడులున్నాయి.

**జగన్‌పై కేసులు**

వైఎస్ జగన్‌పై మొత్తం 26 కేసులున్నాయి. ఇందులో 11 సీబీఐ కేసులు కాగా, 9 ఈడీ కేసులున్నాయి. ఇవి కాకుండా వివిధ పోలీస్ స్టేషన్లలో 6 కేసులున్నాయి. వైఎస్ జగన్ ఎన్నికల అఫిడవిట్‌ను ఈసారి పులివెందులలో కాకుండా రాజమండ్రిలో తయారు చేయించారు. స్టాంప్ పేపర్లను విజయవాడలో కొనుగోలు చేశారు.

# ఒకే దెబ్బకు రెండు పిట్టలు, కార్యకర్తలకు డిమాండ్, ఒకేచోట అమిత్ షా, ప్రియాంక, దర్బార్ తో!

అమరావతి : ఎన్నికల పోలింగ్‌కు మరో రెండు రోజులు మాత్రవే మిగిలి ఉండడంతో ఓటర్లను తమ పార్టీ వైపు తిప్పుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాయి.ఈరోజు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన జాతీయస్థాయి నాయకులు ఐటీ హబ్ లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. రెండు పార్టీల కీలకనేతలు, ఒకే రోజు ఒకే నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం చెయ్యడంతో ప్రజలకు చుక్కలు కనపడుతున్నాయి.ఐటీ హబ్ బెంగళూరు సౌత్ లోక్ సభ నియోజక వర్గంలో ఇప్పుడు హైవోల్టేజీ వాతావరణం నెలకొంది. ఈ నియోజకవర్గంలో ఈసారి ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా బెంగళూరు దక్షిణ లోక్‌సభ నియోజకవర్గంలో బహిరంగ సభలు, రోడ్‌షోలు నిర్వహించనున్నారు.ఇదే నియోజకవర్గంలో ప్రియాంక గాంధీ, అమిత్ షా కూడా లోక్ సభ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. బెంగళూరులోని పలు నియోజక వర్గాల ప్రజలను ఇదే ప్రాంతాలకు రప్పించి బెంగళూరులోని అన్ని లోక్ సభ నియోజక వర్గాల ఎన్నికల ప్రచారం చెయ్యడానికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికల తేదీపై రాజకీయ పార్టీలు పంచుకున్న షెడ్యూల్ ప్రకారం ప్రియాంక గాంధీ వాద్రా చిత్రదుర్గ, బెంగళూరులోని హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్‌లో సమావేశాలు నిర్వహిస్తారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా అదే నియోజకవర్గంలో ఎన్‌డీఏ అభ్యర్థులకు ఓట్లువెయ్యాలని ఎన్నికల ప్రచారం చెయ్యనున్నారు. చిత్రదుర్గ నియోజకవర్గంలో 73 ఏళ్ల బీజేపీ అభ్యర్థి గోవింద్ కారజోలాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ 68 ఏళ్ల బీఎన్ చంద్రప్పను పోటీ చేస్తున్నారు. చంద్రప్ప గతంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రిగా పనిచేసి ఇప్పుడు పార్లమెంట్ స్థానానికి పోటీ చేయనున్నారు.జిల్లా కేంద్రమైన చిత్రదుర్గలోని ఓల్డ్ మిడిల్ స్కూల్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో ప్రియాంక గాంధీ ప్రసంగిస్తారని కాంగ్రెస్ కర్ణాటక విభాగం తెలిపింది. బీజేపీ యువజన విభాగం కర్ణాటక శాఖ అధ్యక్షుడు తేజస్వి సూర్యాకు గట్టి పోటీ ఇస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి, బెంగళూరు లోని జయనగర మాజీ ఎమ్మెల్యే సౌమ్యా రెడ్డికి మద్దతుగా సాయంత్రం బెంగళూరు సౌత్ నియోజకవర్గంలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్లేగ్రౌండ్‌లో ప్రియాంక గాంధీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు హెచ్‌ఎస్‌ఆర్ లేఅవుట్‌లోని మైదానంలో బహిరంగ సభ జరగనుంది. మరోవైపు అదే సమయంలో బెంగళూరు దక్షిణ నియోజకవర్గంలోని స్వామి వివేకానంద సర్కిల్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఇలా ఇద్దరు ఘటానుఘటు నేతలు ఎన్నికల ప్రచారంలో ఒకే లోక్ సభ నియోజక వర్గంలో తలపడనున్నారు. ఈసారి ఎలాగైనా సౌమ్యారెడ్డిని బెంగళూరు సౌత్‌లో గెలిపించాలని కర్ణాటక సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

# టీచర్‌గారమ్మాయి!



అమరావతి : ఏపీలో టెన్త్ క్లాస్ ఫలితాలు వచ్చాయి. టెన్త్‌లో స్టేట్ టాపర్ ఓ అమ్మాయి. పేరు... వెంకట నాగసాయి మనస్వి. ఎన్ని మార్కులొచ్చాయంటే...వందకు వంద. వందకు వంద. ఇలా ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా ఐదు సబ్జెక్టుల్లో వందకు వంద. హిందీలో మాత్రం ఒకటి తగ్గించుకుంది. మొత్తంగా 600కి 599 మార్కులు!! పేపర్‌లు దిద్దే టీచర్లకే ఓ పరీక్ష.ఆకుల వెంకట నాగసాయి మనస్విది ఏలూరు జిల్లా, నూజివీడు పట్టణం. ఈ అమ్మాయి పదోతరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించింది. ఏటా ఎవరో ఒకరు ఈ రికార్డు సాధిస్తారు. కానీ ఇన్ని మార్కులు తెచ్చుకోవడం ఆమె సాధించిన మరో రికార్డు. 600కి ఒక్క మార్కు తక్కువగా 599 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పదవ తరగతి పరీక్షలకు కూడా రికార్డే.

**మా నాన్నే హీరో!**

చదువుకోవడమే జీవిత లక్ష్యం అన్నట్లు చదువుకుంటున్న మనస్వి నేపథ్యం కూడా పుస్తకాలమయమే. ఆమె తల్లి నాగ శైలజ, తండ్రి నాగ వరప్రసాదరావు ఇద్దరూ గవర్నమెంట్ స్కూల్ టీచర్‌లు. వెంకట నాగ సాయి మనస్వి వారి ఏకైక సంతానం. మనస్వికి క్లాసు పుస్తకాలు చదవడమే కాకుండా మంచి రీడింగ్ హ్యాబిట్ కూడా ఉంది. అయితే హాబీగా చదివే పుస్తకాలు కూడా కాలక్షేపం కోసం అన్నట్లు ఉండవు, మంచి సబ్జెక్టు ఉన్నవే కావడం విశేషం.సిలబస్ ద్వారా తెలుసుకున్న విషయాలకు మరికొంత సమాచారాన్ని అందించేవిగా ఉంటాయి. "నా రోల్ మోడల్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్. స్పోర్ట్స్‌లో క్రికెట్ అంటే క్రేజ్. కానీ ఆడడానికి సమయం ఉండదు. మ్యాచ్ వస్తుంటే వీలయినంత సేపు చూస్తాను. విరాట్ కోహ్లీ ఆట నచ్చుతుంది. సినిమాలు చూస్తాను కానీ చాలా తక్కువ. నాకు నచ్చే హీరో రామ్ చరణ్. అందరికంటే ఈ ప్రపంచం లో నాకు అత్యంత ఇష్టమైన వ్యక్తి మా నాన్న.మా నాన్న కంటే బెస్ట్ హీరో మరెవరూ ఉండరు. ఆయన ఎప్పుడూ ఖాళీగా ఉండరు. నాన్న పాతికేళ్ల కిందట డీఎస్సీ రాశారు. కానీ ప్రభుత్వ ఉద్యోగం రాలేదు. దాంతో ట్యూషన్‌లు చెప్పారు. వ్యవసాయం చేశారు. గత ఏడాది గవర్నమెంట్ చేసిన రిక్రూట్‌మెంట్‌లో నాన్నకు ఉద్యోగం వచ్చింది. తన చదువుకు తగిన ఉద్యోగం వచ్చే వరకు ఆయన నిరాశపడకుండా ఎదురుచూశారు" అని సంతోషంగా చెప్పింది మనస్విని.ఇంతలో వాళ్ల తల్లి మాట్లాడుతూ "మనస్వి చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉండేది. పదవ తరగతిలో చాలా కష్టపడింది. ఇక చాలు నిద్రపొమ్మని చెప్పినా వినేది కాదు. అర్ధరాత్రి వరకు చదువుతూనే ఉండేది. సిలబస్ పూర్తికాకపోతే తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి చదువుకునేది. మంచి మార్కులు వస్తాయనుకున్నాం.కానీ ఇన్ని మార్కులు తెచ్చుకుంటుందని, రికార్డు సాధిస్తుందని ఊహించ లేదు. తల్లిదండ్రులుగా మాకు ఇంతకంటే సంతోషం మరి ఏముంటుంది" అని ఆనందం వ్యక్తం చేశారామె. అత్యధిక మార్కుల సాధనలో మనస్వి రికార్డును భవిష్యత్తులో మరొకరు బ్రేక్ చేయడం అంత సులువు కాకపోవచ్చు. మనస్వి మార్కుల రికార్డు ఎప్పటికీ ఆమెకే ఉండిపోవచ్చు కూడా.

# ఏపీ హైకోర్టులో తోట త్రిమూర్తులకు దక్కని ఊరట




అమరావతి : దళితుల శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట త్రిమూర్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ కొనసాగింది.ఈ కేసులో ఆయనకు ఊరట లభించలేదు. దీనిపై తదుపరి విచారణ మే 1వ తేదీకి వాయిదా పడింది.దళితుల శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులు జైలుశిక్షను ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. 1996 డిసెంబర్ 29వ తేదీన రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో అయిదుమంది దళితులపై దాడులకు పాల్పడటం, వారిలో ఇద్దరిని శిరోముండనం చేసిన ఘటనలో తోట త్రిమూర్తులును దోషిగా తేల్చింది విశాఖపట్నంలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం.ఆయనతో పాటు మరో ఎనిమిది మంది ఈ కేసులో దోషులుగా నిర్ధారించింది విశాఖలోని ఎస్సీ ఎస్టీ న్యాయస్థానం. వారికి 18 నెలల జైలుశిక్ష, రెండున్నర లక్షల రూపాయల జరిమానాను విధించింది. దీనిపై స్టే ఇవ్వాలంటూ తోట త్రిమూర్తుల ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్ దాఖలు చేశారు.దీన్ని విచారణకు స్వీకరించింది హైకోర్టు. నేడు విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదోపవాదాలను ఆలకించింది. తోట త్రిమూర్తులు కోరిన విధంగా స్టే ఇవ్వడానికి నిరాకరించింది. అదే సమయంలో కౌంటర్ దాఖలు చేయాలంటూ తోట త్రిమూర్తులుపై ఫిర్యాదు చేసిన వారిని ఆదేశించింది న్యాయస్థానం. అనంతరం ఈ పిటీషన్లపై విచారణను మే 1వ తేదీకి వాయిదా వేసింది.

# బర్త్‌డే కేక్ తిని మాన్వి మృతి.. కారణం అదేనంటూ నిర్ధారించిన పోలీసులు



అమరావతి : పుట్టిన రోజు వేడుకల్లో కేక్ తిని 10ఏళ్ల బాలిక మృతి చెందిన కేసులో కీలక ఆధారాలు వెలుగులోకి వచ్చాయి.అధిక మోతాదులో సింథటిక్ స్వీట్నర్ ఉన్న కేక్ తినడం వల్లే పాప మరణించినట్లు తేలింది.

హర్బన్ లాల్ వివరాల మేరకు..

మాన్వి తాత హర్బల్ లాల్ వివరాల మేరకు.. పంజాబ్ రాష్ట్రం పాటియాల ప్రాంతంలో నివసించే మాన్వి మార్చి 24 పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంది. వేడుకల్లో భాగంగా పాటియాలలోని 'కేక్ కన్హా' బేకరీ నుంచి ఆన్‌లైన్‌లో బర్త్‌డే కేక్ ఆర్డర్ పెట్టుకుంది. ఆ రోజు సాయంత్రం 7 గంటల సమయంలో బర్త్‌డే కేక్ కట్ చేసింది. ఆ కేకును మాన్వితో పాటు కుటుంబ సభ్యులు,స్నేహితులు కూడా తిన్నారు.ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా అయితే సరిగ్గా 10గంటల సమయంలో మాన్వి చిన్న చెల్లెలు వాంతులు చేసుకుంది. ఆ తర్వాత మాన్వి నోటి నుంచి నురుగలు కక్కుకుంటూ అస్వస్థతకు గురైంది. ఆస్పత్రికి తీసుకునే వెళ్లే ప్రయత్నం చేయలేదు. కొద్ది సేపు అస్వస్థతకు గురైనా.. కొద్ది సేపటికి నిద్ర పోయింది. అర్ధరాత్రి రెండుగంటలకు ఎక్కువ దాహంగా ఉందని మంచి నీళ్లు తాగి పడుకుంది.తెల్లవారు జామున సరిగ్గా 4గంటల సమయంలో మాన్వి శరీరం చల్లబడడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆక్సిజన్ పెట్టి చికిత్స చేసినా పాప చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. పుట్టిన రోజు నాడు చిన్నారి చనిపోవడంతో 'అప్పుడే నీకు నూరేళు నిండాయా మాన్వి తల్లీ..'అంటూ కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు అక్కడున్న వారిని కలచి వేసింది.విషపూరిత పదార్థంతో కూడిన కేక్‌ను బేకరీ డెలివరీ చేసిందని ఆరోపించిన కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసిన పోలీసులు రెస్టారెంట్‌ను మూసివేసి దర్యాప్తు ప్రారంభించారు.

శాకరైన్ వల్లే తాజాగా, పోలీసులు వైద్యుల పర్యవేక్షణలో చేసిన దర్యాప్తులో 10ఏళ్ల బాలిక మాన్వి అధిక మొత్తంలో సింథటిక్ స్వీట్నర్‌లో ఉన్న శాకరైన్ కారణంగా, కేకు తిని పాప మరణించినట్లు నిర్ధారించారు.

మాన్వి మృతికి

జిల్లా వైద్యాధికారి డీహెచ్ఓ డాక్టర్ విజయ్ జిందాల్ మాట్లాడుతూ.. చక్కెరతో అధిక క్యాలరీలు ఒంట్లోకి చేరిపోతాయి. దీంతో చాలా మంది బరువు తగ్గేందుకు తక్కువ క్యాలరీలు ఉండే కృత్రిమ చక్కెరలను వాడుతుంటారు. అయితే ఈ ఆర్టిఫిషియల్ షుగర్‌తో మంచి కంటే చెడే ఎక్కువగా ఉంది. ఆహారం, పానీయాలలో చిన్న మొత్తంలో శాకరైన్ ఉపయోగించబడుతున్నప్పటికీ, అది మోతాదు మించితే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా పెంచడానికి కారణమవుతాయి. ఫలితంగా ప్రాణాల్ని ఫణంగా పెట్టాల్సి వుస్తుందని తెలిపారు.

అంతేకాదు ఆహార పదార్థాల్లో వినియోగించే శాకరైన్, సుక్రలోజ్, నియోటేమ్ వంటి కృత్రిమ చక్కెరలతో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం పెరుగుతుందని తెలిపారు. మాన్వి తిన్న బర్త్‌డే కేకులో శాకరైన్ అధిక మొత్తంలో ఉందని వెల్లడించారు.

# లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు మరో బిగ్ షాక్



హైదరాబాద్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుమార్తె , మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంలో కూరుకుపోయిన సంగతి తెలిసిందే. తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు కవితకు బిగ్ షాక్ ఇచ్చింది.మే 7వ తేదీ వరకు జ్యుడిషియల్ కస్టడీకి పంపిస్తూ ఆదేశాలిచ్చింది. కవిత కస్టడీపై పొడిగింపుపై సీబీఐ, ఈడీ అప్లికేషన్ లు దాఖలు చేశాయి. 14 రోజులపాటు కస్టడీకి పొడిగించాలని కోరాయి.ఈడీ చెప్పిందే చెబుతోందని, కొత్త అంశాలను చెప్పడంలేదని, కస్టడీ అవసరం లేదంటూ కవిత తరఫు న్యాయవాది రాణా వాదించారు. ఆమె బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని, కస్టడీ పొడిగించాలంటూ ఈడీ న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. కేసు దర్యాప్తునకు సంబంధించిన పురోగతిని కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్ కు సంబంధించి ఛార్జిషీట్ సమర్పిస్తామని ఈడీ కోర్టుకు తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తామంటూ తన క్లైంట్ ను అరెస్ట్ చేసినప్పటి నుంచి ఆరోపిస్తున్నారని, కొత్తగా ఏమీ చెప్పడంలేదని రాణా వాదించారు.మార్చి 15న కవితను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో అరెస్ట్ చేశారు. మద్యం కేసులో ఇప్పటికే కొంతమంది నిందితుల నుంచి వాంగ్మూలాలు సేకరించారు. వీటి ఆధారంగా కవిత నుంచి వివరణ కోరారు. ఆమె ట్రయల్ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వాదనలను విన్న రౌస్ అవెన్యూ కోర్టు కవితకు 14 రోజులు రిమాండ్ పొడిగిస్తూ మే 7వ తేదీవరకు జ్యూడిషియల్ కస్టడీ విధించింది.కవిత ప్రధానంగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో సూత్రధారిగా వ్యవహరించారనేది ఈడీ ప్రధాన ఆరోపణ. అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిని బెదిరించి రూ.14 కోట్లు వసూలు చేయడం, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కొడుకు రాఘవద్వారా నగదు సేకరించడం, వాటిని తన వ్యక్తిగత కార్యదర్శిద్వారా హవాలా మార్గంలో ఢిల్లీకి చేర్చడంలో కీలకంగా వ్యవహరించారని సీబీఐ, ఈడీ వాదిస్తున్నాయి. ఆమె బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేస్తారని కోర్టు దృష్టికి తెచ్చాయి.

# మలేషియాలో రెండు హెలికాప్టర్లు ఢీ.. 10 మంది మృతి

అమరావతి : మలేషియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రాయల్ మలేషియన్ నేవీ సెలబ్రేషన్ ఈవెంట్ కోసం రిహార్సల్ చేస్తున్న సమయంలో రెండు నేవీ హెలికాప్టర్లు గాలిలో ఢీకొన్నాయి.అయితే, ఈ ప్రమాదంలో కనీసం 10 మంది సిబ్బంది ఉన్నారని స్థానిక మీడియా చెప్పుకొచ్చింది. దాదాపు 10 మంది చనిపోయినట్లు తెలిపింది. దీనిపై ఇంకా అధికారికంగా ధృవీకరించబడలేదు. స్థానిక మీడియాలో తెలిపిన వివరాల ప్రకారం.. ఒక ఛాపర్‌లలో ఒకటి మరొకటి రోటర్‌ను క్లిప్ చేసింది.. దీనిపై మలేషియా అధికారులు సమాచారం సేకరిస్తున్నారు.కాగా, ఈ ఘటన రోజు ఉదయం లుముట్‌లోని రాయల్ మలేషియన్ నేవీ బేస్ దగ్గర జరిగిందని అధికారులు తెలిపారు. ఇక, స్థానిక నివేదికల ప్రకారం.. %వీ%503-3 మారిటైమ్ ఆపరేషన్స్ హెలికాప్టర్ లో ఏడుగురు సిబ్బంది ఉండగా, మరొక %వీ%502-6, బోర్డులో ముగ్గురు సభ్యులు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు హెలికాప్టర్లు మే నెల 3-5 తేదీల మధ్య జరగనున్న నేవీ డేతో కలిసి నిర్మాణ శిక్షణ పొందుతున్నట్లు సమాచారం.

# ఎన్నికల ముందు గుడ్ న్యూస్..ఫుల్ జోష్‌లో వైసీపీ

అమరావతి : ఏపీ సీఎం , వైసీపీ అధినేత జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఏపీ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేసింది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సీఎం జగన్ సిద్ధం పేరిట ఎన్నిక ప్రచారానికి శ్రీకారం చూట్టారు.సిద్ధం సభలకు పార్టీ కార్యకర్తల నుంచే కాకుండా సామాన్య ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన లభించింది. దీంతో మేమంతా సిద్ధం పేరిట సీఎం జగన్ బస్సు యాత్ర చేపట్టారు.దీనిలో భాగంగా అన్ని జిల్లాలను కవర్ చేస్తూ ఈ బస్సు యాత్ర సాగుతోంది. జగన్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చేసిన పాదయాత్రకు మించిన ప్రజాధారణ బస్సు యాత్రకు లభిస్తోందని వైసీపీ నేతలు చేబుతున్నారు. జగన్ ప్రజలతో మమేకం అవుతున్న తీరుకు ప్రతిపక్షాలు సైతం షాక్ అవుతున్నాయి. జగన్ బస్సు యాత్ర చేపట్టిన తరువాత వైసీపీ క్యాడర్ మొత్తం కూడా యాక్టివ్ అయినట్టుగా కనిపిస్తోంది.ఇదిలా ఉంటే జగన్ బస్సు యాత్ర చేపట్టిన తర్వాత వివిధ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు భారీగా వైసీపీలో చేరినట్టు లెక్కలు చెబుతున్నాయి. జగన్ బస్సు యాత్ర మొదలు పెట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు దాదాపు 221 మంది వివిధ పార్టీలకు చెందిన నేతలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నేతలు జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర స్థాయి నాయకులు ఉండటం విశేషం.ఇక గత ఎన్నికల్లో జనసేన తరుపున ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేసిన నేతలు సైతం భారీగా వైసీపీలో చేరడం జరిగింది. టీడీపీ, జనసేన బలంగా ఉన్న స్థానాల నుంచే ఈ చేరికలు ఉండటం విశేషం. రాయలసీమ, విజయవాడ, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన నేతలు వైసీపీ కండువా కప్పుకున్నారు. ఇదే సమయంలో లక్ష ఇరవై ఐదువేల మంది వివిధ పార్టీలకు చెందిన క్రియాశీల కార్యకర్తలు అధికారికంగా వైసీపీలో చేరినట్టు తెలుస్తోంది.పార్టీ అధినేత జగన్ ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన తర్వాత వ్యతిరేకత అనే పదానికి తావు లేకుండా పోయిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీలోనూ ఇంతటి స్థాయిలో చేరికలు జరగలేదని వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు పలు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు ఇలా వైసీపీలో చేరడంతో ఆ పార్టీ నేతలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# India initiates anti-dumping probe into imports of solar glass from China, Vietnam

NEW DELHI (ROYAL JOURNALISM): India has initiated an anti-dumping probe into imports of certain solar glass from China and Vietnam, following a complaint by domestic players.The commerce ministry's investigation arm Directorate General of Trade Remedies (DGTR) is probing the alleged dumping of 'Textured Tempered Coated and Uncoated Glass' made or from China and Vietnam.The product is also known by various names such as solar glass or solar photovoltaic glass in the market parlance.An application has been filed by Borosil Renewables Ltd on behalf of the domestic industry for the probe and the imposition of appropriate anti-dumping duty on imports."On the basis of the duly substantiated application by the domestic industry, and having satisfied itself, on the basis of prima facie evidence submitted by the applicant substantiating the dumping and consequent injury to the domestic industry, the authority hereby initiates an anti-dumping investigation into the alleged dumping," the notification said.If it is established that the dumping has caused material injury to domestic players, DGTR would recommend the imposition of anti-dumping duty on the imports.The finance ministry takes the final decision to impose duties.There is sufficient evidence that the product is being dumped in the domestic market of India by the exporters from these two countries.Anti-dumping probes are conducted by countries to determine whether domestic industries have been hurt because of a surge in cheap imports.As a countermeasure, they impose these duties under the multilateral regime of the Geneva-based World Trade Organisation (WTO).The duty is aimed at ensuring fair trading practices and creating a level-playing field for domestic producers vis-a-vis foreign producers and exporters.India has already imposed anti-dumping duty on several products to tackle cheap imports from various countries, including China.

# SST teams perform their duties effectively

Royal Journalism ( Bapatla ) Apr 23 : District SP Vakul Jindal ordered that the SST teams perform their duties effectively and check every vehicle thoroughly. A review meeting was held from the district SP camp office on Tuesday about the duties performed by the SST teams at the check posts in Bapatla district. In this meeting, the duties performed by the SST teams, the procedure for conducting vehicle inspections, the manner of dealing with the public and other duties were explained. The SP said that the duties performed by the SST teams are very important for the general elections to be held in a peaceful atmosphere, and their duties are being monitored from time to



time, CC cameras have been installed at every check post in the district and the vehicle checks conducted by the SST teams are continuously monitored from the district control room. He said that police personnel and revenue officers have been appointed so that SST teams can perform duties for 24 hours in three shifts in each check post. Every vehicle should be checked thoroughly at the check posts. While conducting vehicle checks, they should treat motorists and people with courtesy and seize illegally transported liquor, cash, gifts and other promotional items. Those transporting cash in excess of Rs.50,000 and carrying campaign materials worth more than ten thousand rupees should be seized. The seized cash should be handed over to the District Grievance Cell. Those who are having seized cash should be informed how to contact the District Grievance Cell officials to get back the seized cash and other items and get the proper evidence and documents and hand over the receipts of the seized cash to them. Officers and staff performing duties in SST teams should improve their duties. In the coming days, they are expected to carry out their duties effectively and stop offering illegal liquor, cash and other temptations. The SP warned that strict legal action will be taken against anyone who is negligent in performing election duties. Additional SP T.P.Vithaleshwar, Election Cell Inspectors K.Srinivasa Reddy, CH.Singaiah, constituency nodal police officers of the district, members of SST teams and other officials participated in this Zoom video conference meeting.

# These Tech Companies Demand Employees To Work From Office

NEW DELHI (ROYAL JOURNALISM): The pandemic is well and truly over. Companies who have resorted to remote and hybrid work setup are slowly moving back to the old habits, i.e.having people come to office every week. The tech industry is seeing the biggest rush to get employees back to work and not sign into their day sheet from a hill station or beach side.These companies are not just based in India but we are talking about some of the biggest names in the tech space that are making people switch their work style, or face serious consequences. Most brands started informing their employees about the changes from late 2023 but now it has come into full effect. Here's a round up of the companies that have made work-from-office mandatory for its employees.

**Google :** Google revised its hybrid work policy as per reports in 2023, making it mandatory for employees to be in the office for at least three days a week. According to a new report, Google will monitor employee attendance and take action against those who do not follow the new requirements. Google's chief people officer, Fiona Cicconi, wrote an email to employees recently which included doubling down on office attendance. Remote work is only an option in exceptional cases, which is another way of saying, you don't have that option anymore.

**Meta :** Google wasn't the only tech giant to issue the order. Meta, formerly known as Facebook, had a similar order for its employees to work from the office for three days a week. It also warned employees that those who fall short of office attendance could lose their jobs. The email was sent to Meta employees by Lori Goler, the company's "head of people". "Beginning September 5, people assigned to an office will need to spend at least 3 days per week in person to foster healthy relationships and strong collaboration," an excerpt from the mail read.

**TCS :** TCS is the India-based tech company that recently changed its policies, making it mandatory for employees to work from office all five days or their appraisals and hikes will suffer. TCS seems to have gone for the kill with its work-from-office order and it seems the policy is the same for all the divisions, giving everyone the 'last warning' about its decision. Major changes like these could force some employees to look for newer pastures if the policy doesn't work out for them.

**HCL Tech :** HCL is going slightly easier on its employees, asking them to come to the office three days in a week. Even HCL is asking all its employee bands to follow the new policy that comes into effect from February 19 which is just a few days away. The mail from the HR quoted in the media suggests HCL doesn't have a warning tone to its message,




but just informs the employees of the inevitable changes.

**Amazon :** Amazon is another global tech giant that is discouraging remote or even hybrid work for that matter. The company also wants its employees to work from home a minimum of three days a week or else they risk the chances of promotion.

**Infosys :** And finally, we have another Indian tech company in the form of Infosys that also wants its workforce to come to office for a minimum of 10 days in a month, which roughly translates into 3 days in a week.

# UP Man Poses As Amit Shah, Promises Election Ticket To Ex-MLA, Then This Happened

Bareilly: A man was arrested for allegedly impersonating Union Home Minister Amit Shah during several calls to an ex-MLA and promising him an election ticket if he paid him money in Uttar Pradesh, police said on Thursday.Police have arrested Ravindra Maurya in connection with the scam and are looking for his accomplice Shahid.Superintendent of Police (Rural area) Mukesh Mishra said Shahid and Maurya have been booked under charges of robbery, cheating, and impersonation, as well as under sections of IT Act."In Truecaller, it was written in Devnagari 'Grah Mantralaya Delhi, Kendra Sarkaar' (Ankit). This was done by Shahid and Ravindra Maurya. Shahid is on run, while Ravindra Maurya has been arrested. During the investigation, it came to light that Shahid indulged in similar acts of deceits earlier as well," SP Mishra said, as per PTI.The case was filed on the complaint of Inspector Vinod Kumar of Nawabganj Police Station.SP Mishra said that the gang would call its targets, mostly political leaders and party workers, impersonating Amit Shah and would try to elicit money from them



with fake promises of getting them election tickets, PTI reported.According to police, Maurya had called and spoken to former BJP MLA Kishanlal Rajput (from Barkhera assembly constituency in Pilibhit district) on phone from January 4 to January 20, nine times.During their probe, police zeroed in on one Ravindra Maurya, a resident of Samooha village under Nawabganj Police Station of Bareilly, and called him to the police station, under a man named Harish from his village, he said.When he was questioned by police, Harish told them that he had purchased the SIM on December 29 last year.

# The cursed legacy of Koh-i-Noor: How it mysteriously affect it's owners

The Koh-i-noor, a dazzling 105.6-carat diamond, is a famed member of the Crown Jewels in the UK, currently held by King Charles III and Queen consort Camilla.

The cursed legacy of Koh-i-noor

Despite its name meaning "Mountain of Light" in Persian, the Koh-i-noor is believed to bring misfortune to its male owners. Recent discussions arise as King Charles III faces a health challenge.

Origin and prestige of Koh-i-noor

Discovered in Kollur Mines, Golconda, during the Kakatiya Dynasty's rule, the Koh-i-noor became a coveted jewel, leading to conflicts between rulers eager to claim it as a trophy.

Peacock throne: A diamond's central stage

Shah Jahan, in 1628, commissioned a magnificent Peacock Throne adorned with rubies, emeralds, and the Koh-i-noor. The throne gained fame, but the diamond faced turmoil as the Mughal Empire expanded.

The diamond's travels and wars

From Nader Shah's armband to the Sikh ruler Ranjit Singh's possession, the Koh-i-noor journeyed through wars, changing hands between Hindu, Persian, Mughal, Afghan, and Sikh rulers.

The British connection

In 1849, the British East India Company seized the Koh-i-noor after imprisoning Ranjit Singh's family. Throughout history, any ruler possessing the diamond faced a downfall.

The East India Company's fate

The Revolt of 1857 nearly destroyed the East India Company, raising questions about whether they were aware of the Koh-i-noor curse. The British Royals, cautious of this belief, avoided male heirs wearing the diamond.

Royal heirs and Koh-i-noor

To avert the curse, only female members of the British Royal family have worn the Koh-i-noor. Queen Victoria, Queen Alexandra, Queen Mother, and Queen Elizabeth II all adorned the diamond during special occasions.

Controversies and demands

Calls to return the Koh-i-noor to India persist, with demands and protests against the UK. Despite the controversies, the diamond remains an integral part of the British Crown jewels.Centuries after its discovery, the Koh-i-noor continues to captivate, with legends and folktales surrounding its curse still believed by many.

# Free distribution of PM Modi's 'Exam Warriors' among students in Chhattisgarh

NEW DELHI (**ROYAL JOURNALISM**): Chhattisgarh Chief Minister Vishnu Deo Sai has announced the complimentary distribution of 'Exam Warriors,' a book authored by Prime Minister Narendra Modi, to students in grades 9th to 12th, starting from the upcoming academic session.On Tuesday, the corridors of the Chhattisgarh Legislative Assembly resonated with youthful vigor as students from the tribal-dominated Jashpur district, fresh from their educational voyage to eminent institutions like ISRO and IIT Madras, experienced the legislative proceedings for the first time.Guided by the vision to ignite a passion for science and technology among students,Chief Minister Sai facilitated the enlightening journey of students from Jashpur to ISRO and IIT Madras .Representing various schools including Swami Atmanand English Medium School, Pathalgaon, Bagicha, and Jashpur, Sankalp Shikshan Sansthan Kunkuri, and Higher Secondary Girls School Bagicha, these students embarked on a captivating exploration of space research and technical innovation.During their interaction with Chief Minister Sai, students conveyed their delight at the enriching experiences garnered during their visits to ISRO and IIT-Madras.They recounted their awe-inspiring encounters with space technology at the Satish Dhawan Space Centre (SDSC) in Sriharikota and the insightful immersion into the heritage and achievements of IIT Madras.The initiative received commendation from School Education Minister Brijmohan Agrawal, who emphasized the transformative potential of such educational escapades.He underscored the significance of broadening students' horizons beyond conventional academics, nurturing holistic development, and fostering a spirit of inquiry among them.Capturing memorable moments with Chief Minister Sai, the students expressed gratitude for the opportunity to witness democracy in action and engage with visionary leaders.As they departed from the hallowed halls of the Legislative Assembly, they carried them not only cherished memories but also a renewed zeal to pursue knowledge and contribute to the progress of their communities and the nation at large.

# India sees US as weak, played smart by staying close to Russia: Nikki Haley

NEW DELHI (**ROYAL JOURNALISM**): Republican presidential aspirant Nikki Haley on Wednesday said that India wants to be a partner with the US, but as of now they don't trust Americans to lead.The Indian-American presidential aspirant also said that India has played smart in the current global situation and stayed close with Russia.Nikki Haley, in an interview with Fox Business News, said that, as of now, India sees the United States as weak, reported news agency PTI."I have got to say, I have dealt with India too. I have talked with Modi. India wants to be a partner with us. They don't want to be a partner with Russia. The problem is, India doesn't trust us to win. They don't trust us to lead. They see right now that we're weak. India has always played it smart. They have played it smart, and they have stayed close with Russia, because that's where they get a lot of their military equipment," she said."When we start to lead again, when we start to get the weakness out and stop putting our head in the sand, that's when our friends, India, Australia, New Zealand, all of them will -- and Israel, Japan, South Korea -- all of them want to do that...," Haley said."India gave themselves a billion-dollar stimulus to become less dependent on China," she told Fox Business News, adding that the US needs to start building up its alliances. Meanwhile,Nikki Haley recently faced a setbackas Grand Old Party (GOP) voters collectively chose the



"none of these candidates" option on the ballot in the Nevada primary. Haley had hoped to position herself as a genuine competitor against Tru mp but ended up losing to the 'none of these candidates' option, becoming the first presidential candidate to face such a defeat since the option was introduced in Nevada in 1975.

# Nawaz Sharif or Bilawal Bhutto-Zardari? What does it mean for India?

NEW DELHI (**ROYAL JOURNALISM**): Pakistan is holding its 12th national general elections on Thursday, February 8, to elect a new government, with multiple crises plaguing the nuclear-armed country of 241 million.Nawaz Sharif's Pakistan Muslim League Nawaz will likely emerge as the single-largest party and Bilawal Bhutto Zardari's Pakistan Peoples Party as a distant second followed by the Pakistan Tehreek-e-Insaf of Imran Khan and other parties, The News reported.While former prime minister Imran Khan remains in jail, Nawaz Sharif is tipped to emerge as the main face for the prime minister's post. Imran Khan's Pakistan Tehreek-e-Insaf or PTI candidates are contesting the polls independently after the Supreme Court upheld the decision of the election commission to deprive the PTI of its iconic election symbol cricket 'bat'.Nawaz Sharif, 74, will be eyeing the prime ministership for a record fourth time in Thursday's election. The contest also involves the PPP of Bilawal Bhutto-Zardari, who has been declared as the party's prime minister face.But whoever wins the February 8 elections will find a daunting task ahead due to the dwindling economy and deteriorating security situation. Last year, Pakistan narrowly averted a default when the International Monetary Fund or IMF provided a $3 billion short-term loan. Economic experts believe that the new government would need an urgent new IMF program on more stringent conditions.Pakistan's over two decades-old fight against terrorism is also unravelling as the rebels have resurged since 2021 after the Afghan



Taliban came to power. The new government will find it tougher to deal with the militancy of the banned Tehreek-i-Taliban Pakistan and Baloch nationalists.On its eastern border, fresh tensions have risen after Islamabad accused India of running an assassination campaign inside Pakistan that New India has rejected completely. India on January 25 strongly rejected Pakistan's assertion of evidence implicating Indian agents in the targeted killings of two Pakistani citizens on its soil, dismissing it as "false and malicious anti-India propaganda".How India sees Pakistan election 2024?India is also going to the Lok Sabha elections by May, and a return to power for the Narendra Modi-led government with a heavy mandate could further complicate matters for Pakistan's new government.The extent of the Pakistan Army's influence on the country's politics has become widely recognised, with allegations of election manipulation to favour its preferred candidates. In the 2018 elections, the Pakistan Army effectively "selected" Imran Khan, a cricket icon-turned-politician, to replace Nawaz Sharif as the leader of the PML(N). Imran Khan assumed the role of prime minister after Nawaz Sharif's conviction, although Nawaz Sharif was subsequently permitted to leave the country, and only returned in October 2023, when suddenly all the cases against him vanished into thin air.Experts have indicated that this time, Nawaz Sharif has the blessings of the army."What is scheduled to happen on February 8 seems less like an election and more like a selection because Pakistan's Army has shown us in the past few days what result they are desiring in the upcoming elections. They want Nawaz Sharif to be selected," news agency ANI quoted former high commissioner of India to Islamabad Ajay Bisaria as saying.In the Pakistan election 2024, Pakistan Army chief general Asim Munir will consolidate his authority over the political leadership of the country. The elections are significant as for the first time in the history of Pakistan, the popularity of a civilian leader (Imran Khan) challenged the dominance of the army.New Delhi would be closely monitoring all activities in its neighbouring country ahead of the elections, particularly focusing on the Pakistan Army's involvement in selecting the next prime minister. India has persistently raised concerns about Pakistan's ongoing support for terrorism, prompting the Narendra Modi-led government to adopt a stricter stance on national security matters."India has dealt with Pakistan's generals who took charge of the country before. But General Munir's quest for greater control may not be the movie we have seen before. To be sure, the dominant assumption in Delhi is that nothing ever changes in Pakistan. And that Pakistan's generals will muddle along as they retain hold over Pakistan. Munir, however, is taking control amid the growing prospect that the old order in Pakistan is becoming unsusta inable," The Indian Express quoted geopolitical expert C Raja Mohan as saying.In recent statements, Nawaz Sharif has shown a willingness to engage with India and has recognised the neighbouring country's global progress. However, his party's manifesto states a commitment to pursue peace with India only if New Delhi reverses its decision to revoke Article 370, which granted speci al status to Jammu and Kashmir. Moneycontrol reported that a significant achievement of Prime Minister Narendra Modi's foreign policy has been the marginalisation of Pakistan in India's diplomatic agenda, a strategy that has proven effective thus far. This approach allows India to remain nonchalant about shifts in power in Islamabad while still adhering to the principle articulated by former Prime Minister Atal Bihari Vajpayee: "We can change our friends but not our neighbours."

**Pakistan suspends mobile phone services**

On Thursday, Pakistan temporarily suspended mobile phone services to strengthen security as voting began in the country's national election, the interior ministry said.The governm ent's decision comes amid a rise in militant attacks in the run-up to the election and a day after Imran Khan urged his supporters to wait outside polling booths after voting until results are announced.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా







# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!

చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించదదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది.ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది. ఆ విషయంలో అమ్మడు ఎంతో లక్కీ అనే అనాలి.ఎంతో కాంపిటీషన్ ఉన్నా దాంతో సంబంధం లేకుండా ఛాన్సులు అందుకుంటుంది. అదే హిట్లు పడితే రెజీనా వేగాన్ని ఆపడం అసాధ్యమనే చెప్పాలి. మరోవైపు నిత్యం సోషల్ మీడియా తో అభిమానులకు టచ్ లో ఉంటుంది. రకరకాల ఫోటోషూట్లతో కుర్రకారు హృదయాల్ని దోచేస్తుంది. తాజాగా అమ్మడు మరోసారి చీరందంలో తళుకులీనింది.

# అదేంటి.. ట్రైలర్ కోసం లోకేష్ దాచారా?



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్.. ప్రస్తుతం వెట్టియాన్ తోపాటు లోకేష్ కనగరాజ్ తో మరో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో మూవీ అనౌన్స్మెంట్ వచ్చిన నుంచి రోజురోజుకు అంచనాలు పెరిగిపోతున్నాయి. గత ఏడాది జైలర్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన రజినీ.. ఇప్పుడు లోకేష్ సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల ఈ సినిమా టైటిల్ ను కూలీగా అనౌన్స్ చేసి టీజర్ ను విడుదల చేశారు మేకర్స్.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో కూలీ సినిమా సాగుతుందోనని టీజర్ ద్వారా అర్థమవుతోంది. బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో రజినీ స్టైలిష్ ఫైట్ తో టీజర్ ఇంప్రెసివ్ గా సాగుతోంది. మొత్తానికి సూపర్ స్టార్ అభిమానులకు కనువిందు చేసేలా కూలీ సినిమా ఉండబోతున్నట్లు టైటిల్ టీజర్ చెప్పకనే చెబుతోంది. ప్రస్తుతం ఈ గ్లింప్స్ నెట్టింట వైరల్ గా మారింది. రజినీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు.అయితే ఈ టైటిల్ టీజర్ ను చూశాక డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ఫ్యాన్స్ మాత్రం నిరాశకు గురయ్యారట. విక్రమ్, లియో సినిమాల తర్వాత రజినీ టైటిల్ గ్లింప్స్ పై చాలా హోప్స్ పెట్టుకున్నామని, అందుకు తగ్గట్టుగా లేదని చెబుతున్నారు. కూలీ గ్లింప్స్ లో బంగారు గొలుసులను ఆయుధాలుగా ఉపయోగించడం కాస్త కొత్తగా ఉన్నప్పటికీ.. డైలాగులు, రజినీ యాక్షన్ మార్క్ కనిపించలేదని నెటిజన్లు అంటున్నారు.కమల్ హాసన్ విక్రమ్, దళపతి విజయ్ లియో చిత్రాల గ్లింప్స్ అభిమానులను అప్పట్లో ఓ రేంజ్ లో ఆకట్టుకున్నాయి. విక్రమ్ గ్లింప్స్.. అనిరుధ్ మ్యూజిక్, లోకేష్ కనగరాజ్ మార్క్ తో అదిరిపోయింది. ఇక విజయ్ లియో గ్లింప్స్ లో కరిగే చాక్లెట్ నుంచి ఆయుధాన్ని తీసే సీన్ అయితే వేరే లెవెల్. మరి ఇప్పుడు రజినీ కోసం అలాంటి అద్భుతమైన సీన్స్ ఎందుకు సృష్టించలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే మొత్తం టీజర్ లో కాకుండా.. ట్రైలర్ లో లోకేష్ కనగరాజ్ చూపిస్తారని ఇంకొందరు చెబుతున్నారు.కాగా, రజినీకాంత్ లోని విలనిజం అంటే తనకు చాలా ఇష్టమని ఇదివరకే చెప్పారు లోకేష్ కనగరాజ్. తన సినిమాలో తలైవా విలనిజాన్ని చూపించబోతున్నట్లు తెలిపారు. చెప్పినట్లే.. కూలీ సినిమాలో రజినీని నయా అవతార్ లో చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ శ్రుతి హాసన్ కీలకపాత్ర పోషిస్తోందని సమాచారం. మరి ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి.

# అనిమల్ 2.. దర్శకుడి కొత్త మాట



బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్, తెలుగు దర్శకుడు సందీప్ వంగ కాంబినేషన్ లో వచ్చిన అనిమల్ సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లను సాధించిన అనిమల్ సినిమాకు సీక్వెల్ తీస్తాను అంటూ ఇప్పటికే దర్శకుడు సందీప్ వంగ ప్రకటించిన విషయం తెల్సిందే.అనిమల్ 2 కి ఇప్పటికే అనిమల్ పార్క్ అనే టైటిల్ ను కన్ఫర్మ్ చేశాడు. సీక్వెల్ లో మరింత వైల్డ్ కంటెంట్ ఉండబోతుంది అంటూ ముందుగానే దర్శకుడు సందీప్ వంగ ప్రకటించాడు. ప్రస్తుతం ప్రభాస్ మూవీ స్పిరిట్ కోసం సందీప్ వంగ స్క్రిప్ట్ ను రెడీ చేస్తున్నాడు.స్పిరిట్ పూర్తి అయిన తర్వాతే అనిమల్ పార్క్ కి సంబంధించిన వర్క్ ను దర్శకుడు మొదలు పెట్టబోతున్నాడు. తాజాగా సందీప్ వంగ స్వయంగా ఆ విషయాన్ని ప్రకటించాడు. 2026 లో అనిమల్ పార్క్ ను మొదలు పెట్టబోతున్నట్లు తెలియజేశాడు.అనిమల్ సినిమాతో పోల్చితే అనిమల్ పార్క్ లో మరింత వైల్డ్ కంటెంట్ తో కథ ఉంటుందని అన్నాడు. కొన్ని పాత్రలు కొత్తగా పరిచయం అవ్వబోతున్నాయి. గత సినిమాలో ఉన్న ఎమోషన్ ను కంటిన్యూ చేస్తూ సీక్వెల్ ను రూపొందించే విధంగా సందీప్ వంగ స్క్రీప్ట్ ప్లాన్ చేస్తున్నాడు.అనిమల్ పార్క్ ను భారీ బడ్జెట్ తో ప్రముక నిర్మాణ సంస్థ టి సిరీస్ వారు నిర్మించబోతున్నారు. సందీప్ వంగ దర్శకత్వంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా తో పాటు అల్లు అర్జున్ హీరోగా కూడా ఒక సినిమా ఉండబోతుందని ప్రకటన వచ్చింది. తాజాగా సందీప్ చేసిన వ్యాఖ్యలతో అనిమల్ పార్క్ తర్వాతే బన్నీ మూవీ అని తేలిపోయింది.

# బ్లాక్ బస్టర్ చేజార్చుకున్న చియాన్.. ఆ సినిమా పడుంటే..!



కోలీవుడ్ లో చియాన్ విక్రమ్ సంచలనం గురించి తెలిసిందే. తమిళంలో ఉన్న విలక్షణ నటులల్లో ఆయన ఒకరు. ఇప్పుడు కమర్షియల్ సినిమాల్లో చేస్తున్న ప్రయోగాలన్నీ ఒకప్పుడు ఆయన చేశారు. ప్రతి సినిమాలో కొత్తగా కనిపించాలని విక్రం పడే తపన ఆడియన్స్ కు నచ్చుతుంది. అయితే ఈమధ్య చియాన్ సినిమాలేవి ఆడియన్స్ ను మెప్పించట్లేదు. అతను చేసే సినిమాలు సరైన టైం లో రిలీజ్ అవ్వక అనుకోని ఇబ్బందులు పడుతున్నాయి. ఒకప్పుడు కోలీవుడ్ స్టార్ గా సూపర్ క్రేజ్ తెచ్చుకున్న విక్రం చూస్తూ చూస్తూనే అక్కడ వెనుకబడ్డారు.అయితే చియాన్ విక్రం తమిళంలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటిస్తూ వచ్చారు. ఆయన చేసిన సినిమాల్లో కొన్ని రీమేక్ సినిమాలు కూడా ఉన్నాయి. తమిళంలో దళపతి విజయ్ రీమేక్ స్పెషలిస్ట్ గా చెప్పుకుంటారు. ఆయన చేసిన రీమేక్ సినిమాలు ఒరిజినల్ వెర్షన్ కన్నా సూపర్ హిట్ అవుతాయి. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ నటించిన ఒక్కడు సినిమా తమిళంలో గిల్లి గా రీమేక్ అయ్యింది. తెలుగులో గుణశేఖర్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా తమిళంలో ధరణి డైరెక్ట్ చేశారు.విజయ్ కెరీర్ లో వన్ ఆఫ్ ది సూపర్ హిట్ సినిమాల్లో గిల్లి ఉంటుంది. ఈమధ్య ఆ సినిమా రీ రిలీజ్ చేసి దళపతి ఫ్యాన్స్ చేసిన హంగామా తెలిసిందే. ఇదిలా ఉంటే ఈ సినిమాను ధరణి ముందు చియాన్ విక్రమ్ తో తీయాలని అనుకున్నారట. విక్రం ఆ సినిమాను చేయకపోవడంతో ఆ ఛాన్స్ విజయ్ కి వెళ్లింది. విక్రం ఆ సినిమా చేసుంటే పరిస్థితి వేరేలా ఉండేదని చెప్పొచ్చు.విక్రం మాత్రమే కాదు గిల్లిలో నటించిన త్రిషకు బదులుగా ముందు జ్యోతికను హీరోయిన్ గా అనుకున్నారట. జ్యోతిక కు కుదరకపోవడంతో త్రిష ని తీసుకున్నారు. అలా విక్రమ్ బదులు విజయ్, జ్యోతిక బదులుగా త్రిష వచ్చి చేరారు. గిల్లి సినిమా విక్రమ్ చేజార్చుకోవడంతో ఒక సూపర్ హిట్ సినిమా మిస్ అయ్యాడని చెప్పొచ్చు. గిల్లి రీ రిలీజ్ టైం లో చియాన్ విక్రమ్ ఈ రీమేక్ వదులుకున్నాడని తెలిసి చియాన్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. తెలుగులో కూడా ఒక్కడు సినిమాతోనే మహేష్ మాస్ ఇమేజ్ సొంతం చేసుకున్నారని తెలిసిందే. తమిళంలో ఒక్కడు రీమేక్ గా చేసిన గిల్లి అప్పట్లో సూపర్ హిట్ కాగా రీ రిలీజ్ టైం లో ఈ సినిమా వసూళ్ల రికార్డులు సృష్టిస్తున్నాయి.

# నయనతారకు చెక్ పెట్టేందుకు ఆమె కూడా రెడీ..!



కోలీవుడ్ లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నయనతార ఓ పక్క కమర్షియల్ సినిమాలు చేస్తూనే లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో అదరగొట్టేస్తున్నారు. తమిళంలో స్టార్ హీరోల కు ఈక్వల్ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ గా నయనతార లేడీ సూపర్ స్టార్ గా అవతరించింది. అయితే ఆఫ్టర్ మ్యారేజ్ నయనతార దూకుడు తగ్గిందని చెప్పొచ్చు. జవాన్ సినిమాతో బాలీవుడ్ లో సూపర్ హిట్ అందుకున్న నయనతార బాలీవుడ్ నుంచి వరుస అవకాశాలు అందుకుంటుందట.అయితే సొంత భాష తమిళంలో మాత్రం నయనతారని కాదని త్రిష, కాజల్ ని తీసుకుంటున్నారని తెలుస్తుంది. కోలీవుడ్ లో కథా బలం ఉన్న పాత్రల్లో నటించాలంటే మొదట నయనతారనే ఫిక్స్ చేస్తారు. కానీ ఈమధ్య కాలంలో మారిన కాలిక్యులేషన్స్ ప్రకారం నయనతారని పక్కన పెట్టి త్రిషకు అవకాశాలు ఇస్తునారు. మణిరత్నంతో ప్రా.నా 1, 2 సినిమాలతో పాటుగా విజయ్ లియో సినిమాలతో త్రిష సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.ఈ సినిమాలతో త్రిష ఇప్పుడు కోలీవుడ్ లో సూపర్ ఫాం కొనసాగిస్తుంది. అయితే నయనతారని త్రిష క్రాస్ చేసి భారీ రెమ్యునరేషన్ అందుకుంటుండగా ఆమె ఆఫర్లను త్రిషతో పాటు కాజల్ కూడా దక్కించుకుందని టాక్. ఆఫ్టర్ మ్యారేజ్ కాజల్ కూడా కొద్దిపాటి గ్యాప్ ఇవ్వగా కెరీర్ మళ్లీ స్ట్రాంగ్ చేసుకోవాలని చూస్తుంది కాజల్. ఈ టైం లో అమ్మడు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో ఆడియన్స్ ను అలరించాలని చూస్తుంది.ప్రస్తుతం కాజల్ సత్యభామ సినిమా చేస్తుంది. ఈ సినిమాలో ఆమె పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తుంది. సినిమా టీజర్ అయితే కాజల్ ని కొత్తగా ప్రెజెంట్ చేశారని అనిపిస్తుంది. ఇన్నాళ్లు స్టార్ హీరోయిన్ గా ప్రేక్షకులను మెప్పించిన కాజల్ ఇక మీదట లీడ్ రోల్ లో చేసి అదరగొట్టాలని చూస్తుందిల్. సత్యభామ హిట్ పడితే మాత్రం తమిళంలో త్రిషతో పాటు కాజల్ కూడా నయనతారకు చెక్ పెట్టేయడం ఫిక్స్ అని చెప్పొచ్చు. త్రిషతో పోల్చుకుంటే కాజల్ రెమ్యునరేషన్ కూడా తక్కువే కాబట్టి నయనతార, త్రిషల కన్నా ముందు కాజల్ కే ఛాన్స్ ఇచ్చే పరిస్థితి ఉంది. మరి కాజల్ ఈ అవకాశాన్ని ఎలా వాడుకుంటుందో చూడాలి. కాజల్ తిరిగి ఫాం లోకి వస్తే చూడాలని ఆమె క్రేజీ ఫ్యాన్స్ కోరుతున్నారు. సత్యభామతో పాటుగా కమల్ హాసన్ ఇండియన్ 2 లో కూడా కాజల్ నటించింది.

# టీ20 వరల్డ్ కప్‌లో ఓపెనర్లుగా గంగూలీ ఛాయిస్ వీళ్లే..!

దిల్లీ: టీ20 క్రికెట్లో టీమిండియా ఎలాంటి భయం లేకుండా ఆడాల్సిన అవసరం ఉందని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, దిల్లీ ఐపీఎల్ జట్టు డైరెక్టర్ సౌరభ్ గంగూలీ అన్నా డు.ఈ సం దర్భంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు. 40 బంతుల్లో సెంచరీ చేయగల సత్తా అతడికి ఉందని సోమవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కొనియాడాడు.

భయం వీడాలి..

“ఎలాంటి భయం లేకుండా ఆడడం చాలా ముఖ్యం. టీ20ల్లో ప్లేయర్ల వయసుకు సంబంధించి ఓ నిర్దిష్ట నియమేమీ లేదు. జేమ్స్ ఆండర్సన్ ఇంకా టెస్టులు ఆడుతూ.. 30 ఓవర్లు బౌలింగ్ వేస్తున్నాడు. 40 ఏళ్ల ధోని ఇంకా సిక్సర్లు బాదుతున్నాడు. బౌండరీలు కొట్టడం ముఖ్యం. జట్టు మొత్తం హిట్టింగ్‌పై దృష్టి సారించాలి. రోహిత్ , విరాట్, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్య.. ఇలా చాలా మంది అద్భుతమైన ఆటగాళ్లున్నారు. బౌండరీలు బాదడంలో వారి నైపుణ్యం అద్భుతం” అని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

ఓపెనర్లుగా వీరిద్దరూ..

టీ20 ప్రపంచ కప్‌నకు జట్టు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్లేయర్లను ఎంపిక చేయాల్సిన బాధ్యత సెలక్షన్ కమిటీ, కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్‌పై ఉందని గంగూలీ గుర్తుచేశాడు. అయితే, తాను మాత్రం కోహ్లీ, రోహిత్ (%=శీష్ట్రఙ్ రాష్ట్రుతీఝు%) కలిసి ఓపెనింగ్‌కు దిగితే బాగుంటుందని భావిస్తున్నానన్నాడు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమనని.. సెలెక్టర్లు కచ్చితంగా ఇలాగే చేయాలని తాను సూచించడం లేదన్నాడు. తుది నిర్ణయం వారిదేనని స్పష్టం చేశాడు.

జైశ్వాల్‌కు అవకాశం ఉంది..

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్, ఐపీఎల్‌లో ఫామ్‌ను బట్టి టీ20 కప్ ఎంపికకు జైశ్వాల్ దూరమైనట్లేనా అన్న ప్రశ్నకు గంగూలీ స్పందించాడు. అతడు అద్భుతమైన ప్లేయర్.. అతడి ఎంపికను అప్పుడే కొట్టిపారేయలేమని తెలిపాడు. కేవలం ఐపీఎల్‌ను దృష్టిలో ఉంచుకొని టీ20 కప్ జట్టు సెలెక్షన్ ఉండకూడదని అభిప్రాయపడ్డాడు. అంతర్జాతీయ టోర్నీలు, గత మూడు సీజన్లను సైతం పరిగణనలోకి తీసుకోవాలని సూచించాడు. తాజా ఐపీఎల్ సీజన్ ఆరంభంలో నిరాశపర్చిన జైశ్వాల్ నెమ్మదిగా ఫామ్ అందుకుంటున్న విషయం తెలిసిందే. నిన్న ముంబయితో జరిగిన మ్యాచ్‌లో 60 బంతుల్లో శతకం బాది రాజస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

జట్టులో సమతూకం..

జూన్ 1 నుంచి అమెరికా, వెస్టిండీస్‌లో జరగనున్న టీ20 కప్‌నకు ఎంపిక చేసే జట్టులో యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులూ ఉండాల్సిన అవసరం ఉందని గంగూలీ తెలిపాడు. రెండింటి మధ్య సమతూకం అవసరమన్నాడు.

# కొంతమంది ముంబయి ఆటగాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్ అనుకుంటున్నారు



ఐపీఎల్ 17 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన చేస్తోంది. సోమవారం ముంబయిపై రాజస్థాన్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.ఈ ఓటమితో ముంబయి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. హార్దిక్ సేన ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట మాత్రమే నెగ్గింది. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ గురించి భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆ జట్టులోని కొంతమంది ఆటగాళ్లు ఇప్పటికీ రోహిత్ శర్మ నే కెప్టెన్‌గా భావిస్తున్నారని వ్యాఖ్యానించాడు. ఇటీవల పంజాబ్, ముంబయి మ్యాచ్‌లో చివరి ఓవర్‌కు ముందు జరిగిన సంఘటనను ప్రస్తావిస్తూ పఠాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ముంబయి బౌలర్ ఆకాశ్ మధ్వాల్ రోహిత్ దగ్గరకు వెళ్లి బౌలింగ్ వ్యూహాలు, ఫీల్డింగ్ సెటప్ గురించి చర్చించగా.. పక్కన ఉన్న కెప్టెన్ హార్దిక్ పాండ్య చూస్తూ ఉండిపోయాడు.“ఆకాశ్ మధ్వాల్, హార్దిక్ పాండ్య ఉన్నారు. మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో వేయాల్సి ఉండటంతో ఒత్తిడిలో ఉన్న ఆకాశ్.. రోహిత్ శర్మ దగ్గరికి వెళ్లాడు. ఫీల్డింగ్ సెటప్ గురించి రోహిత్‌తో మాత్రవే మాట్లాడుతున్నాడు. ‘అతను నా కెప్టెన్.. మరో వ్యక్తి కాదు’ అనే నమ్మకం మనలో ఉన్నప్పుడు ఇలా జరుగుతుంది. ఈ విషయంలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. హార్దిక్ పాండ్య దీన్ని చేయగలడని నేను భావిస్తున్నాను” అని రాజస్థాన్, ముంబయి మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్ కామెంటెటరీ చేస్తూ అన్నాడు.

**నెక్ట్స్ టీ20 కెప్టెన్ సంజు శాంసన్: హర్భజన్**

సంజు శాంసన్ సారథ్యంలోని రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ 17 సీజన్‌లో అదరగొడుతోంది. యశస్వి జైస్వాల్ శతకం బాదడంతో సోమవారం ముంబయిని 9 వికెట్ల తేడాతో ఓడించి ఏడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. శాంసన్ కెప్టెన్‌గా, ఆటగాడిగా ఆకట్టుకున్నాడు. ముంబయితో మ్యాచ్ అనంతరం భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంజుపై ప్రశంసలు కురిపించాడు. “క్లాస్ పర్మినెంట్ అనేదానికి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ నిదర్శనం. ఫామ్ అనేది తాత్కాలికం. వికెట్‌కీపర్ బ్యాట్స్‌మన్ గురించి ఎటువంటి చర్చ జరగకూడదు. టీ20 ప్రపంచ కప్ భారత జట్టులో సంజు శాంసన్ ఉండాలి. రోహిత్ శర్మ తర్వాత శాంసన్ టీమ్‌ఇండియాకు తదుపరి టీ20 కెప్టెన్‌గా ఎదుగుతాడనడంలో మీకు ఏమైనా అనుమానాలున్నాయా?” అని భజ్జీ ఎక్స్ ,లో పోస్టు పెట్టాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com